POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు:
సయ్యద్ రసూల్
నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్
అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపుటి 2
సంచిక 45
వార్షిక చందా 300/-రూ॥

www.akhbarbadrqadian.in

09 నవంబర్ 2017, 19 సఫర్ 1439 హి.ఖ, 09 నభువ్వత్ 1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు.

**(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

**నా దీన పరిస్థితి వలన, నా పేదరికం వలన నా కుటుంబ సభ్యులలో నలుగురిని పోషించడానికి కూడ నాకు స్థోమత ఉండేది కాదు. కాని నేడు అల్లాహ్ తాలా ఎంతటి సౌకర్యమును కల్పించినాడనగా, నేడు ఒకే సమయంలో 300ల మంది తమ భార్య పిల్లలతో పాటు, ఎందరో పేదవారు, ధార్మిక వ్యక్తులు నా వంటశాల నుండి భోజనం చేస్తున్నారు.**

### ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం

86 వ నిదర్శనము: ఒకసారి నాకు తీవ్రమైన పన్ను నొప్పి కల్గింది. ఎంతకు తగ్గుముఖం పట్టలేదు. ఈ బాధ నుండి త్వరగా ఉపశమనం కల్గించు ఔషదం ఏదైనా గలదా అన్ని ప్రక్కన ఉన్న వారిని అడిగి తెలుసుకొంటిని. అందుకు ఈ పంటి నొప్పి నుండి ఉపశమనం పొందుటకు సరైన వైద్యం ఆ పంటిని తొలిగించడేమనని సలహాలు ఇచ్చిరి. పన్ను తీసివేయాలి అనే మాటను వినగానే వెంటనే నేను ఉ ల్కిపడ్డాను. అంతలోనే నా కన్నులు మసకబారి పోయాయి, నేను నేలపై కూర్చున్నాను. ప్రక్కనే మంచం వేసి ఉన్నది. ఆ తొందరపాటులో నేను నా తలను ఆ మంచంపు ఒక కోనపై వాల్చగా వెంటనే నిద్ర ఆవహించింది. నేను మొల్కొని చూడగా ఎలాంటి బాధ లేకుండెను. వెంటనే నా నాలుకపై ఈ దైవవాణి ఉచ్చరింపబడినది. **ఇజా మరిజ్తు ఫ ఉవ యష్ఫి.** అనగా నీవు అస్వస్థతకు గురి అయినచో అతడే నీకు స్వస్థత కల్పించును. **ఫల్ హందు లిల్లాహి అలా జాలిక.**

87 వ నిదర్శనం: దిల్లిలో జరిగిన నా వివాహంను గూర్చి ఒక భవిష్యవాణి గలదు. ఈ విషయంలో అల్లాహ్ తాలా నుండి నాకు ఈ దైవవాణి అందినది. **అల్ హందు లిల్లాహి ఇల్లజి జ అల లకుము స్సిహ్ర వ అన్నస్బ.** అనగా నీవు అల్లుడిగా మారినందుకు, నీకు సంతానం అనుగ్రహించి ఇరువురిని గౌరవించినందుకు ఆ అల్లాహ్‌కు సంకీర్తణలు తెల్పుము. అనగా నీ సంతానమును కూడ గౌరవ ప్రదమైన సంతానంగా తీర్చిదిద్దును. మరియు నీ శ్రీమతి కూడ ఉన్నతమైన వంశంనకు చెందినది. ఈ దైవవాణి నా వివాహం కోసం ఒక భవిష్యవాణిగా నిల్చినది. ఫలితముగా నేను నా వివాహ ఖర్చులను నేను ఏవిధముగా భరించగలనని, ఆ సమయంలో నా వద్ద ఏ సంపధ లేకుండెను. అంతేగాకా నేను ఏ విధముగా ఈ జీవిత బాధ్యతలను నెరవేర్చగలను అని చింతించడం ప్రారంభించాను. అందుకే నా వివాహానికి కావలసిన ధనము న వద్ద లేదని నేను అల్లాహ్‌తో ప్రాధేయపడ్డాను. అప్పుడు అల్లాహ్ తాలా నుండి ఈ దైవవాణి అందినది. అనగా నీ వివాహానికి కావలసిన ఖర్చులన్నింటిని నేను నీకు ఏర్పాటు చేస్తాను. అంతేగాకుండా నీ జీవితంలో అవసరమున్న ప్రతి వస్తువును నేను నీకు సమయానుకూలముగా అందించెదను. చివరికి ఆ విధముగానే అల్లాహ్ తాలా నాకు సహాయమును అందించెను. అనగా నా వివాహానికి అవసరమున్న ధనమును మున్షి అబ్దుల్ హఖ్ అకౌంటెంట్ లాహోర్ గారు నాకు 500 రూపాయలను అరువుగా ఇచ్చిరి. అదే విధముగా మరొక వ్యక్తి హకీం ముహమ్మద్ షరీఫ్ కలానూర్ ప్రాంతానికి చెందిన వారు, అమృతసర్‌లో వైద్యుడిగా సేవలందిస్తున్న వారు రెండు వందలు లేదా మూడ వందల రూపాయలను అరువుగా ఇచ్చిరి. భారతదేశంలో వివాహం చేసుకోవడం అనగా ఒక ఎనుగును తీసుక వచ్చి గుమ్మం ముందుర కట్టివేసినట్లుగా ఉండునని ఆ సమయంలో మున్షి అబ్దుల్ హఖ్ గారు నాతో తమ అభిప్రాయమును వెల్లడించిరి. అందుకు నేను సమాధానం ఇస్తూ అల్లాహ్ తాలా నా వివాహానికి కావలసిన ధనమును తానే స్వయముగా ఏర్పాటు చేస్తానని వాగ్దానం చేశాడని తెలిపాను. నా వివాహం జరిగిన పిదప అన్ని రంగాలలో సాఫల్యము లభించడం ప్రారంభమైనది. కాని ఆ రోజులలో నా దీన పరిస్థితి వలన, నా పేదరికం వలన నా కుటుంబ సభ్యులలో నలుగురిని పోషించడానికి కూడ నాకు స్థోమత ఉండేది కాదు. కాని నేడు అల్లాహ్ తాలా ఎంతటి సౌకర్యమును కల్పించినాడనగా, నేడు ఒకే సమయంలో 300ల మంది తమ భార్య పిల్లలతో పాటు, ఎందరో పేదవారు, ధార్మిక వ్యక్తులు నా వంటశాల నుండి భోజనం చేస్తున్నారు. ఈ భవిస్యవాణిని ఖాదియాన్‌కు చెందిన లాలా శరంపత్, లాలా మలా అమల్ గార్లకు సమయాని కన్న ముందే తెల్పినాను. అదే విధముగా షేక్ హామిద్ అలితో పాటు మరికొందరు ప్రముఖులకు కూడ ఈ భవిష్యవాణి గూర్చి తెలియజేయడమైనది. అదే విధముగా నేడు మున్షి అబ్దుల్ హఖ్ లాహోర్ గారు నన్ను తిరస్కరిస్తున్నా కూడ ఈ సత్యానికి ఒక రోజు తప్పకుండా సాక్ష్యమిచ్చునని నేను భావిస్తున్నాను. వల్లాహు ఆలము, (సర్వం అల్లాహ్‌యే ఎరుగును).

88వ నిదర్శనం: దిలీప్ సింగ్ మరల పంజాబ్‌కు వచ్చునని పదే పదే పత్రికలు ప్రచరిస్తున్న సమయంలో అతడు పంజాబ్‌కు రాడని, అతనిని అడ్డుకొందురని నాకు చూపించడం జరిగింది. సుమారుగా 500 మందికి ఈ భవిష్యవాణిని గూర్చి సమాచారంను అందించాను. అంతేగాకా రెండు పేజిలతో కూడిన ఒక ప్రకటనను కూడ విడుదల చేశాను. చివరికి నేను ప్రకటించినట్లుగానే జరిగింది.

89వ నిదర్శనం: చివరి క్షణాలలో అనేక సమస్యలతో సతమతమవునని, పైగా అతని జీవితం కొన్ని రోజులలోనే ముగియునని నేను సర్ సయ్యద్ అహ్మద్‌ను గూర్చి భవిష్యవాణి చేశాను. ఈ విషయాన్ని నేను ప్రకటణల రూపంలో కూడ ప్రచురించాను. ఆ తరువాత ఒక హైందవుని ధనమును కాజేసినాడనే అపవాదులో సయ్యద్ అహ్మద్ తన జీవితపు చివరి క్షణాలలో చాలా బాధను అనుభవంచెను. ఆ బాధ, అపవాదు వలన కలత చెంది కేవలం కొన్ని రోజులకే పరమపదించెను.

90వ నిదర్శనం : ఒకసారి నేను తంతి తపాల కార్యలయ నిబంధనలను ఉల్లంఘించానని నాపై అభియోగం మోపడం జరిగింది. అందుకు శిక్షగా 500 రూపాయల జరిమాన లేదా 6 నెలల జైలు శిక్ష విదించబడునని ప్రచారం జరుగుచుండెను. ఆ శిక్ష నుండి బయటపడుటకు మార్గాలు కనిపించడం లేదు. నేను దుఆ చేసిన పిమ్మట అల్లాహ్ తాలా ఒక స్వప్నం ద్వారా ఆ అభియోగం రద్దు చేయబడునని తెలుపెను. ఆ అభియోగంను వాధించు వ్యక్తి క్రైస్తవ ధర్మమునకు చెందిన రిల్యా రామ్. అతడు అమృతసర్‌కు చెందిన న్యాయవాది. అంతేగాకా నేను ఆ స్వప్నంలో అతడు నా వైపు ఒక పామును పంపుచున్నట్లుగా, నేను ఆ పామును చెపను వేపుడు చేసినట్లుగా వేపుడు చేసి అతనికి పంపుచున్నట్లుగా చూశాను. అతడు న్యాయవాది అయినందున నా వ్యాజ్యము అతనికి చెపను వెపుడు చేసినట్లుగా ఎంతో లాభమును చేకూర్చునదని భావించెను కాని ప్రథమ పరిశీలనలోనే ఆ వ్యాజ్యము కొట్టివేయబడెను.

**(హఖీఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 246)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## సంపాదకీయం: -

### జామియ అహ్మదియ్యలో విద్యాభ్యాస శుభములు

✦ ✦ ✦

(గత సంచిక తరువాత )

పాఠకులారా! తిర్మిజి షరీఫ్‌లో ఒక హదీసు గలదు. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజియల్లాహు అన్‌హు ఇట్లు తెలిపిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హయాంలో ఇద్దరు సోదరులుండిరి. ఒక సోదరుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో విద్య, విజ్ఞానము పొందుటకు వచ్చేవాడు. రెండవ సోదరుడు సంపాదించేవాడు. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో పెద్ద సోదరుడు (ఇతడు సంపాదనలో నాకు సహకరించడం లేదని) తన సోదరుని గురించి ఫిర్యాదు చేసెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇతని శుభము వల్లనే నీకు ఆహారము లభించుచున్నది కావచ్చు.

**(తిర్మిజి హదీస్ సంఖ్య 2448)**

ఈ విషయములో ఖాలిదె అహ్మదియ్యత్ అబుల్‌అతా జాలంధరి గారి ఒక సంఘటన మీ ముందు ప్రవేశపెట్టదలచితిని. వారి సుపుత్రుడు మౌలానా అతావుల్ ముజీబ్ రాషిద్ గారు తమ ఒక వ్యాసములో ఇట్లనిరి.

ఈ విషయములో ఖాలిదె అహ్మదియ్యత్ అబుల్‌అతా జాలంధరి గారి ఒక సంఘటన మీ ముందు ప్రవేశపెట్టదలచితిని. వారి సుపుత్రుడు మౌలానా అతావుల్ ముజీబ్ రాషిద్ గారు తమ ఒక వ్యాసములో ఇట్లనిరి.

“ఇంట్లో అన్నదమ్ములము, అక్కా చెల్లెల్లము విద్యావసరాల కొరకు వారి వద్దకు పోయేవారము. వారు తమ జేబులో చెయ్యి పెట్టేవారు. నగదున్నచో వెంటనే ఇచ్చేవారు. చాలా సార్లు నగదు వుండేది కాదు. కనుక లేనిచో రేపు తీసుకోగలరని చెప్పేవారు. మా తండ్రి జీవితాంకితులు. ప్రపంచపరంగా ధనికులు కాకుండిరి. తెల్లారి మేము వెళ్లగా అటులనే జేబులో చెయ్యి పెట్టి మాకు కావలసిన నగదు సంతోషముతో మాకిచ్చేవారు. అబ్బాజాన్ వద్ద ఏదో డబ్బుల యంత్రముంది. రాత్రి దానిని నడిపి డబ్బులు తయారు చేసి ఉదయం మాకిస్తారని మేము ఆలోచించే వారము. పరస్పరము చెప్పుకునే వారము కూడ. ఇటువంటి బాహ్య యంత్రము వారి వద్ద లేకుండెనను విషయము విదితమే. కాని రాత్రి చీకటిలో వీచే ప్రార్థన, దృఢ నమ్మక యంత్రము తప్పక వారి వద్ద నుండెను. ఇదే అన్నిటి కంటే వారి అధిక విలువైన యంత్రము”.

**(రిసాలా ముష్కాత్ సెప్టెంబర్ 2014 సంపుటి 33 పుట 9)**

తన జీవితమును అంకితము చేసి, ధార్మిక విద్యనభ్యసించి, ఇస్లాం పతాకమును ఎగురవేయుచు ప్రచారము వంటి పవిత్ర మార్గములో నడుచునో అతని జీవితములోని ప్రతి క్షణం అల్లాహ్ తాజా సజీవ సహాయ చిహ్నములను వీక్షించునని నేను ఉదాహరణగా మీముందుంచిన సంఘటనలు స్పష్టము చేయును.

అల్లాహ్ కొరకు తమ జీవితమును అంకితము చేయువారికి لَهُمُ الْبُشْرٰى فِي الْحَيٰوةِ الدُّنْيَا వాగ్దానము మేరకు ప్రాపంచిక సత్కారములతో కూడ సన్మానించును. ఈ విషయములో గౌ అబ్దుల్ వహాబ్ ఆదమ్ మిష్నరి ఇన్చార్జి ఘనాకు లభించిన ప్రాపంచిక సత్కారములను హుజూరె అన్వర్ తమ ఖుత్బాలో ప్రస్తావించిరి. వారికి అమెరికా Inter Religous and International Federation for Peace తరపున Ambassador for Peace సత్కారము లభించెను. ఘనా ప్రభుత్వము తరపున Companion of the order of the Volta తో సన్మానించబడిరి. University of Cape Coast తరపున గౌరవ డాక్టరేట్ PhD పట్టా లభించెను.

వీరి సన్మానములను ప్రస్తావించిన తర్వాత హుజూర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి.

“సదుద్దేశముతో అంకితము చేసినందుకు ఈ శుభములు అనగా ధార్మిక సేవతో పాటు అల్లాహ్ వారికి ప్రాపంచిక సన్మాములు కూడ లభించినవి. అంకితము చేయనిచో ఏ పనిలో యుందురో తెలియదు. వహాబ్ గారెవరో ఎవరికి తెలిసేది కాదు”. **(ఖుత్బా జుమా 27 జూన్ 2014)**

జీవితాంకితులు స్వయముగా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, అహ్మదియ్య ఖిలాఫత్ సత్యమునకు నిదర్శనము. జామిఅ అహ్మదియ్యలో విద్యాభ్యాసం పొందిన ప్రచారకుల గురించి సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

“ధర్మము నేర్చుకొనుటకు సంస్థ కేంద్రములో వచ్చుట, పూర్తి సమ్మతముతో ధర్మమును నేర్చుకొనుట, తమ జీవితములను ధర్మము కొరకు అంకితము చేయుట, అనంతరం పూర్తి విశ్వసనీయతతో తమ అంకితమును నిర్వర్తించుట, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మిషన్‌ను పూర్తి చేయుటకు ప్రతి త్యాగము సమర్పించుటకు సిద్ధమగుట ఖిలాఫతె అహ్మదియ్య సత్యమునకు నిదర్శనము”.

**(ఖుత్బా జుమా 27 జూన్ 2014)**

పాఠకులారా! నేటి కాలములో జీవితాంకితమును మించి మరొక విషయము లేదు. అల్లాహ్ వాగ్దానములు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీల ప్రకారము ఇస్లాం, అహ్మదియ్య సంస్థ తప్పక విజయము సాధించును. ఇది మన కొరకు తీర్మానించబడినది. ఆ స్పష్టమైన విజయ దినము మన ముందు ప్రకాశించుటకు గతము కంటే ఎక్కువ మన జీవితములను, మన పిల్లల జీవితములను అల్లాహ్ సన్నిధిలో అంకితము చేయు అవసరము గలదు. గతము కంటే అధిక ఆత్మోత్తేజముతో పనిచేయవలెను. ఆమీన్.

సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ ఉత్తేజభరిత ఉపదేశముతో నేను మీతో సెలవు తీసుకుంటాను. తమ సంస్థను ఉపదేశించుచు వారిట్లనిరి.

“నా సంస్థకు ఆదేశమిచ్చుచు ఈ విషయమును తెలుపుట నా కర్తవ్యమని నేను భావించుచున్నాను. దీనిని వినుట లేక వినకపోవుట ప్రతి ఒక్కరి ఇష్టము. మోక్షము కోరువాడు, పవిత్ర జీవితము, శాశ్వత జీవితమును కోరువాడు అల్లాహ్ కొరకు తన జీవితమును అంకితము చేయవలెను. నా జీవితము, నా మరణము, నా త్యాగములు, నా ప్రార్థనలు సర్వం అల్లాహ్ కొరకే అను స్థాయికి ప్రతి ఒక్కరు ఎదుగవలెను. హజ్రత్ ఇబ్రాహీమ్ వలె అతని ఆత్మ ప్రకటించవలెను. (أَسْلَمْتُ لِرَبِّ الْعَالَمِينَ) మానవుడు దేవునిలో లీనము కానంత వరకు, దేవునిలో మరణించనంత వరకు నూతన జీవితము పొందలేడు. దేవుని కొరకు జీవితమును అంకితము చేయుటయే నా జీవిత ముఖ్య ఉద్దేశముగా నేను భావించుచున్నట్లు మీరు చూచెదరు. నా ఈ కార్యమును మీలో ఎంత మంది ఇష్టపడుచు, దేవుని కొరకు జీవితమును అంకితము చేయు కోరిక గల వారున్నారో మీరు గమనించవలెను”.

**(అల్‌హకమ్ సంపుటి 4 నం.21 దివి 31 ఆగస్టు 1900 పుట 4)**

وَآخِرُ دَعْوَانَا اَنِ الْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ

# జుమా ప్రసంగము

నేను అప్పడప్పుడు విశ్వాసభరిత అంశాలను, విషయాలను గూర్చి ప్రస్తావిస్తుంటాను. అందులో ప్రజలు అహ్మదియ్యత్‌ను స్వీకరించుటకు దోహదపడిన అంశాలను గూర్చి లేదా అహ్మదియ్యత్‌ను స్వీకరించిన పిదప వారిలో పెరిగిన అధ్యాత్మికతను గూర్చి లేదా వారికి ఎదురైన అనుభావాలను గూర్చి లేదా జమాఅత్‌పై అల్లాహ్ తాలా కురిపించే అనుగ్రహములను గూర్చి, వాటి వలన అహ్మదీయుల విశ్వాసం గతంలో కన్న పటిష్టమవడం, హెచ్చించడం వంటి విషయాలు కూడ ఉంటాయి. ఇటువంటి ఆసక్తిరమైన సంఘటనల వలన మా పిల్లలు జమాఅత్ వైపు శ్రద్ధ చూపుతున్నారు, కావున ఇలాంటి విషయాలను ప్రస్తావించగరని అనేకులు నాకు లేఖలు వ్రాస్తుంటారు,

ఈ విషయంలో గుర్తుంచుకోవలసిన ముఖ్య విషయం ఏమనగా: యూరప్‌లో నివాసం ఉంటూ ధార్మికతకు ప్రాధాన్యం ఇచ్చేవారికి కూడ అల్లాహ్ తాలా సంకేతాలను చూపుతున్నాడు. వీరి విశ్వాస పటిష్టతకు కూడ అల్లాహ్ తాలా తన వద్ద నుండి తగిన ఏర్పాట్లు చేస్తున్నాడు. ఇక్కడ ఇంగ్లాండ్‌లో కూడ అనేక మంది నూతన అహ్మదీయులు గలరు. ఇక్కడి ప్రాంతీయులలో అనేకులు చాలా కాలం పూర్వం బైఅత్ చేశారు. ప్రతి రోజు వారి విశ్వాసం వృద్ధి చెందుతూనే ఉంది. ఇక్కడి నూతన అహ్మదీయులు, కొంత కాలం క్రితమే జమాఅత్‌లో చేరిన వారు కూడ అల్లాహ్ తాలాతో అనుబంధమును, విశ్వాసంను పెంచుకొను విషయంలో ఆశ్చర్యపర్చే అద్భుతాలను వీక్షించారు. జమాఅత్ సత్యత కూడ వారిపై బహిర్గతమైనది. అంతేగాకుండా ఖిలాఫత్ పట్ల గల అనుబంధము, ప్రేమాభిమానాలలో కూడ ఉన్నత శిఖరాలను అధిరోహించారు.

అల్లాహ్ తాలా నేడు వారి హృదయాలను తెరుస్తున్నచో, వారికి స్వచ్ఛమైన ఇస్లాంను స్వీకరించు భాగ్యమును కల్పించుచున్నచో ఇది అంతయు అల్లాహ్ అనుగ్రహముగానే భావించవచ్చును. అంతేగాని అక్కడే ఈ విధముగా ఎందుకు జరుగుచున్నాయి? అని ఎదరు ప్రశ్నలు వేయకూడదు. ఒకవేళ అక్కడ జరుగుచున్నచో అందుకు గల కారణం వారికి ధార్మికత వైపు శ్రద్ధ గలదు. వారు రాత్రి వేళలలో అధిక సమయం ధార్మిక సమావేశాలకు కేటాయిస్తారు. ఇక్కడ అంత సమయంను ధార్మిక సమావేశాలకు వెచ్చించుటకు ఎవరికి ఆసక్తి లేదు.

అల్లాహ్ తాలా హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు సువార్త వాణి ద్వారా ఈ విధముగా తెలుపెను. **ఫ ఆనా అన్ తు ఆనా వ తు అరఫ బయిన న్నాసి.** వారు (అ) ఈ సువార్త వాణిని గూర్చి వివరిస్తూ ఈ విధముగా తెల్పిరి: నీకు సహాయం అందించూ ఒక సమయం తప్పక వచ్చును. నిన్ను ప్రజలు గుర్తించెదరు. ఇది **వ తు అరఫ బయిన న్నాసి.** భావం. అల్లాహ్ తాలా ఈ విషయాన్ని 1883 వ సంవత్సరములో మొదటి సారిగా సువార్త వాణి ద్వారా తెలిపెను. ఆ తరువాత కూడ మరల రెండు సార్లు ఈ సువార్త వాణి అందినది.

దేశాల విషయంలో కూడ ఒక్క విషయంను తెలుప దలుచుకున్నాను. జమాఅత్ అహ్మదియ్య ఇన్ని దేశాలలో వ్యాపించిందని చాలా గొప్పగా చెప్పుకొంటుంది. వాస్తవానికి ప్రపంచంలో గల దేశాల సంఖ్య ఇంతగా లేవు కదా అని ఆశ్చర్యపోతుంటారు. ఎందుకనగా ఐక్యరాజ్య సమితిలో కేవలం 190 దేశాలు లేదా 195 దేశాల గుర్తింపు మాత్రమే గలదు. ఇది కూడ వాస్తవమే. ఐక్యరాజ్య సమితో కేవలం 190 దేశాలు మాత్రమే సభ్యత్వం నమోదు చేసుకున్నాయి. కాని ప్రపంచములో 220 దేశాలు ఉన్నాయి. ఈ విషయాన్ని గతంలో బి.బి.సి కూడ ప్రచారం చేసింది. అనగా ఒక క్రీడా విషయంలో వారు ప్రసారం చేసే కార్యక్రమాలను ప్రపంచపు 220 దేశాలు వీక్షిస్తాయని ప్రకటించింది.

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 06 అక్టొబర్ 2017 (06 ఇఖా 1396 హి.ష) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

నేను అప్పడప్పుడు విశ్వాసభరిత అంశాలను, విషయాలను గూర్చి ప్రస్తావిస్తుంటాను. అందులో ప్రజలు అహ్మదియ్యత్‌ను స్వీకరించుటకు దోహదపడిన అంశాలను గూర్చి లేదా అహ్మదియ్యత్‌ను స్వీకరించిన పిదప వారిలో పెరిగిన అధ్యాత్మికతను గూర్చి లేదా వారికి ఎదురైన అనుభావాలను గూర్చి లేదా జమాఅత్‌పై అల్లాహ్ తాలా కురిపించే అనుగ్రహములను గూర్చి, వాటి వలన అహ్మదీయుల విశ్వాసం గతంలో కన్న పటిష్టమవడం, హెచ్చించడం వంటి విషయాలు కూడ ఉంటాయి. ఇటువంటి ఆసక్తిరమైన సంఘటనల వలన మా పిల్లలు జమాఅత్ వైపు శ్రద్ధ చూపుతున్నారు, కావున ఇలాంటి విషయాలను ప్రస్తావించగరని అనేకులు నాకు లేఖలు వ్రాస్తుంటారు, లేదా కలసినప్పుడు అభ్యర్థిస్తుంటారు. నవయువకుల ధార్మిక, ఆధ్యాత్మిక స్థితి మెరుగు పడుటకు కూడ ఇవి కారణమగుచున్నాయి. అంతేగాకా స్వయముగా మన ప్రగతికి కూడ కారణమగుచున్నవి. క్రొత్తగా వచ్చే వారి ఈ విశ్వాస స్థితి, వారికి అల్లాహ్ తాలాతో ఉన్న అనుబంధమును చూసినచో తమకు సిగ్గువేస్తున్నదని, అందుకు విశ్వాసంలో ముందుకు వెళ్ళుటకు సూచిస్తున్నదని వ్రాస్తున్నారు. ఈ సంఘటనల ద్వారా మా విశ్వాసము కూడ బలపడుచున్నదని నూతన అహ్మదీయులు కూడ తెలుపుచున్నారు.

కాని ఈ పశ్చిమ దేశాలలో నివసించు వారు తమకు తామే అధిక విద్యావంతులమని, అభివృద్ధి చెందిన వారమని భావిస్తుంటారు. వాస్తవానికి వీరు గతంలో పాకిస్తాన్ నుండి వచ్చినవారే. అయినా కూడ వారిని ప్రపంచము ఎంతగా తమలో కలుపుకున్నదనగా వారికి అల్లాహ్ తాలాయే జ్ఞప్తికి లేదు లేదా అల్లాహ్ తాలా పట్ల ఒక అహ్మదీయునికి ఉండవలసిన శ్రద్ధ ఉండడం లేదు. అంతేగాకా అల్లాహ్ తాలా హక్కులను మరియు హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించి, బైఅత్ చేసిన తరువాత నెరవేర్చవలసిన బాధ్యతలను కూడ కూడ వీరు సరిగా నెరవేర్చడం లేదు. వీరు అల్లాహ్ తాలా మరియు అతడు స్థాపించిన జమాఅత్ బాధ్యతలను ముందుగా నిర్వర్తించడం లేదు. ఒకవేళ వారు నిర్వర్తించుచున్నచో అది కూడ నామ మాత్రం గానే నిర్వర్తిస్తున్నారు. ధార్మిక బాధ్యతలను నిర్వర్తించుటలో పూర్తిగా అశ్రద్ధను కనబర్చుతున్నారు. పైగా వీరు తమ ఆధ్యాత్మిక స్థితిని మెరుగు పరుచుకోవాలని ప్రయత్నించడం లేదు. లేదా నామ మాత్రముగా ప్రయత్నిస్తుంటారు. ఆపై నూతన అహ్మదీయులకు దోహదపడిన అంశాలను, వారి విశ్వాస పటిష్టతకు కారణమైన అంశాలను ప్రస్తావించినప్పుడు, ఈ అంశాలు, సంఘటనలు కేవలం ఆఫ్రికా, అరబ్, ఆసియా దేశాలలో నివసించే వారి వరకే ఎందుకు పరిమితం అవుతున్నాయి?, యూరప్‌లో నివసిస్తున్న వారితో ఎందుకు జరగడం లేదు?, ఇక్కడ ఉన్న వారికి స్వప్నాల ద్వారా ఎందుకు మార్గదర్శకం లభించడం లేదు?. వీరు ధార్మిక గ్రంథాలు చదువినా కూడ ఎందుకు

సన్మార్గం దొరకడం లేదు?, వీరి ఆధ్యాత్మిక స్థితి ఎందుకు మేరుగు పడడం లేదు? అని వీరు ఆరోపణల కోణంలో ప్రశ్నిస్తుంటారు.

ఈ విషయంలో గుర్తుంచుకోవలసిన ముఖ్య విషయం ఏమనగా: యూరప్‌లో నివాసం ఉంటూ ధార్మికతకు ప్రాధాన్యం ఇచ్చేవారికి కూడ అల్లాహ్ తాలా సంకేతాలను చూపుతున్నాడు. వీరి విశ్వాస పటిష్టతకు కూడ అల్లాహ్ తాలా తన వద్ద నుండి తగిన ఏర్పాట్లు చేస్తున్నాడు. ఇక్కడ ఇంగ్లాండ్‌లో కూడ అనేక మంది నూతన అహ్మదీయులు గలరు. ఇక్కడి ప్రాంతీయులలో అనేకులు చాలా కాలం పూర్వం బైఅత్ చేశారు. ప్రతి రోజు వారి విశ్వాసం వృద్ధి చెందుతూనే ఉంది. ఇక్కడి నూతన అహ్మదీయులు, కొంత కాలం క్రితమే జమాఅత్‌లో చేరిన వారు కూడ అల్లాహ్ తాలాతో అనుబంధమును, విశ్వాసంను పెంచుకొను విషయంలో ఆశ్చర్యపర్చే అద్భుతాలను వీక్షించారు. జమాఅత్ సత్యత కూడ వారిపై బహిర్గతమైనది. అంతేగాకుండా ఖిలాఫత్ పట్ల గల అనుబంధము, ప్రేమాభిమానాలలో కూడ ఉన్నత శిఖరాలను అధిరోహించారు. వారిలో స్త్రీ, పురుషులు ఇరువురు గలరు. లజ్నా, ఖుద్దామ్, అన్సారుల్లాహ్ వార్షిక ఇజ్తిమాలలో స్వయముగా వారే ఈ విషయాలను ప్రస్తావిస్తూ ఉంటారు. ఎం.టి.ఏ ప్రసారలలో కూడ ఈ విశ్వాసభరిత వ్యాఖ్యాలను వివరించారు. మొత్తానికి పశ్చిమ దేశాలలో నివసించే వారికి కూడ ధార్మికత పట్ల శ్రద్ధ కల్గించునట్లు అల్లాహ్ తాలా అద్భుత సంకేతాలను చూపించడం జరుగుతుంది. అహ్మదియ్యత్ సత్యత కూడ వారిపై బహిర్గతం చేశాడు. వీరే గాకుండా మరి కొందరు వ్యక్తులు అహ్మదియ్యత్‌ను స్వీకరించకున్నను అహ్మదియ్య జమాఅత్ ద్వారా వారికి ఇస్లాం యొక్క వాస్తవికత తెలుసుకున్నారు. ఇలాంటి ఎన్నో విషయాలను నేను నా పర్యటణల తరువాత లేదా జల్సా తరువాత ప్రస్తావిస్తూ ఉంటాను.

కాని గుర్తుంచుకోవలసిన ముఖ్యమైన మరొక విషయం ఏమిటనగా, అల్లాహ్ తాలా వైపు ముందడుగు వేయాలని ఆలోచించే వారికే అల్లాహ్ తాలా మార్గదర్శకం చేస్తాడు. ఒకవేళ వ్యక్తులు కేవలం ప్రపంచ కార్యకలాపాలలోనే నిమగ్నమై అల్లాహ్ చింతనను వీడినచో, వారికి ధర్మము పట్ల, దేవుని పట్ల ఎలాంటి ఆసక్తి లేనిచో, స్వయముగా తన జీవితంను తానే నాశనం చేసుకొనుచున్నచో ఇలాంటి వారి పట్ల అల్లాహ్ తాలా ఏ మాత్రం దయ, కరుణా ఉండదు. ఫలితముగా వారు మార్గదర్శనం, సన్మార్గం నుండి పూర్తిగా దూరమైపోతారు.

ధర్మమును స్వీకరించు వారు, ధర్మము పట్ల ఆసక్తి కనబర్చు వారిలో నిరుపేదలు, నిర్భాగ్యులు అధికముగా ఉండునని ప్రవక్తల జీవిత చరిత్రలు కూడ మనకు బోధిస్తున్నాయి. భయ భక్తులు గల వారు మాత్రమే దేవుని పట్ల శ్రద్ధ చూపుతూ, దైవానుగ్రహమును పొందుటకు ప్రయత్నిస్తుంటారు. కాని ప్రపంచీకులకు, ధనికులకు మాత్రం వారు అందరికన్న అధములుగా కనిపించెదరు. ఈ విషయమునే అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను. అరాజి లూన బాదియ అర్రాఇ. (హూద్ :28). ప్రపంచీకులు గర్వంతో తూగలాడు తుంటారు. వారు గర్వంలో మునిగిపోవడం వలన మరియు ప్రాపంచిక వ్యవహారాలలో అతిగా నిమగ్నంకావడం వలన ధార్మికత పట్ల వారికి సమయం దొరకడం లేదు. ఇవియే గాకుండా యూరప్‌కు చెందిన వారిలో అధికులు నాస్తికులుగా మారిపోయారు. లేదా పశ్చిమ దేశాలలో, అభివృద్ధి చెందిన దేశాలలో అధికులు నాస్తికులుగా మారిపోవుచున్నారు. వారికి అల్లాహ్ తాలా పట్ల ఎలాంటి ఆసక్తి లేనప్పుడు అల్లాహ్ తాలాకు వారి పట్ల ఆసక్తి ఎలా కల్గును?, వారికి ఎలా మార్గదర్శనం చేయును?.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ ప్రాపంచీకుల పరిస్థితిని గూర్చి వివరిస్తూ ఇట్లు తెల్పిరి: “ సూరయే అసర్‌లో అల్లాహ్ తాలా విశ్వాసుల, అవిశ్వాసుల జీవితాల వాస్తవికతను తెల్పినాడు. అవిశ్వాసుల జీవితం పూర్తిగా జంతువుల వలే ఉండును. వారికి కేవలం తినడం, త్రాగడం, మనో వాంచలను తీర్చుకోవడం తప్ప మరేమి పట్టదు. **యాకులూన కమా తఅకులు అల్ అన్ఆమ్.** ( ముహమ్మద్: 13). కాని గర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా, ఒక ఎద్దు కేవలం గడ్డి తినడానికే పరిమితమై, నాగలి దున్నునప్పుడు కూలబడడం ప్రారంభించినచో దాని పరిణామం ఎలా ఉండును?. ఆ భూస్వామి ఆ ఎద్దును వధశాలలో అమ్మును. ఈ పరిస్థితియే అలాంటి వారి పరిస్థితి. అందుకే పవిత్ర ఖుర్ఆన్‌లో **ఖుల్ మా యఅబావు బికుం రబ్బి లౌలా దుఆవుకుం.** (అల్ పుర్ఖాన్ :78). అనగా మీరు అతనిని ఆరాధించనిచో నా దేవునికి మీ పట్ల ఆసక్తి ఎలా కల్గును?. ” (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 181 ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్).

అందుకే అల్లాహ్ తాలా వైపు ఆసక్తి కనబర్చుతూ, అతనిని మార్గదర్శకం చూపమని ఆశించు వారినే అల్లాహ్ తాలా పట్టించుకొనును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఈ విషయమును గూర్చి ఇట్లనిరి. స్వచ్ఛత ఎంతో ముఖ్యమైనది. అది లేకుండా సత్కార్యములు సంపూర్ణము కాజాలవు. అల్లాహ్ తాలా తన సాంప్రదాయమును వీడదు. మానవుడు కూడ తన అలవాటును మార్చుకొనుటకు సిద్ధముగా లేడు.(చెడుకు అలవాటు పడినవారు) అందుకే అల్లాహ్ తాలా **వల్లజీన జాహదూ ఫీనా లనహ్దియన్నహుమ్ సుబులనా** ( అల్ అనకబూత్ : 70). అల్లాహ్ తఆలాలో లీనమై ప్రయత్నించిన వారి కొరకు అల్లాహ్ తఆలా మార్గములను తెరుచును.”

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 305-306. )

సన్మార్గము పొందుటకు కలతతో ప్రయత్నించు వారికి అల్లాహ్ తఆలా మార్గదర్శనము చూపును. అట్టి వారు విశ్వాసములో పెరిగి మరింత ప్రగతి చెందుతారు. కొందరి సత్కార్యముల వలన అల్లాహ్ తఆలా కరుణించి వారికి మార్గము కూడ చూపును.

మాకు సన్మార్గము ఎలా లభించునని ప్రయత్నించే వారి విశ్వాస భరిత సంఘటనలను మాత్రమే మేము ప్రస్తావించెదము. లేదా తమ కొన్ని సత్కార్యముల వలన అల్లాహ్ అనుగ్రహములను మరియు సన్మార్గములను పొందిన వారి వ్యాఖ్యానములను ప్రస్తావించెదను.

ఈ రోజు కూడ నేను స్వచ్ఛతలో వృద్ధి చెందు కొన్ని విశ్వాస భరిత సంఘటలను మీ ముందు ప్రస్తావించుటకు ఎంచుకున్నాను.

బుకీనా ఫాసో జాతియ అధ్యక్షులు వారు ఈ విధముగా వ్రాసిరి: “ లికోయిన్ అనే గ్రామానికి అక్కడి మన ప్రాంతీయ ముబల్లిఘ్ గారు ప్రచార నిమిత్తం వెళ్ళిరి. ప్రచారం తరువాత బైఅత్ తీసుకొనుటకు ప్రయత్నించగా కేవలం వృద్ధ మహిళ ఒక్కరే బైఅత్ చేసిరి. ఫలితముగా మన ముఅల్లిమ్ గారు వారితో ఇక్కడి నుండి 15 కిలో మీటర్ల దూరంలో అహ్మదియ్యా జమాఅత్‌కు చెందిన మస్జిద్ గలదు, అక్కడ ఐదు పూటల నమాజ్‌తో పాటు జుమఅ నమాజ్ కూడ సల్పడం జరుగుతుంది. కావున మీలో ఎవరైన జమాఅత్‌ను గూర్చిన ఏదేని సందేహాన్ని దూరం చేసుకోవాలని ప్రయత్నించ దలచినచో మరియు జుమా నమాజ్ సల్ప దలచినచో వారు అక్కడికి రావచ్చునని తెల్పిరి. మొత్తానికి అక్కడ బైఅత్ మాత్రం ఒక్క మహిళ మాత్రమే చేసింది. మరల ముఅల్లిమ్ గారు ఇట్లు వ్రాసిరి: వారి గ్రామానికి మరియు మన మస్జిద్‌కు వచ్చే దారిలో ఒక ఏరు గలదు. అది వర్ష కాలంలో అధిక ప్రవహించును. ఆ వృద్ధ మహిళ బైఅత్ చేసినందున ప్రతి శుక్రవారం జుమఅ నమాజ్ సల్పుటకు బయలుదేరి, ఆ ఏటి వద్దకు చేరుకొని అక్కడే జయే నమాజ్‌ను పర్చుకొని నమాజ్ సల్పి తిరిగి తమ గ్రామానికి వెళ్ళిపోయేవారు. పైగా అహ్మదీయులతో కలసి జుమా నమాజ్ సల్పవలెను అనే సంకల్పమును కల్గి ఉన్నందున నేను అహ్మదీయులతో కలసి జుమా నమాజ్ సలిపాను అని అందరికి తెల్పేవారు. ఒక నెల తరువాత ఆ ఏరులో నీటి స్థాయి తగ్గిన తరువాత ఒక రోజు మన మిషన్ హౌజ్‌కు విచ్చేసి జరిగిన సంఘటనను పూర్తిగా వివరించినది. వారిలో ఈ స్వచ్ఛత బైఅత్ చేసిన తరువాతయే ఏర్పడింది. వారు తెల్పిన వివరాలు

విన్న తరువాత మరల ఆ గ్రామములో ప్రచారం చేయుటకు మన ముఅల్లిమ్ గారు వెళ్ళి ఆ గ్రామస్తులతో చూడండి! ఈ వృద్ధ మహిళకు అల్లాహ్ తాలా సత్యమును స్వీకరించు భాగ్యమును కల్గించెను. ఆమేపై తన అనుగ్రహములను కురిపించెను. అందుకు కోసం త్యాగాలను కూడ చేసిరి. ప్రతి శుక్రవారం వీరు ఏటి వద్దుకు వచ్చి నమాజ్ చేసుకొని వచ్చేవారు. ఇది వారిలో గల సత్యత అని వారిని గూర్చి తెలిపిరి. మన ముఅల్లిమ్ గారు ఈ విషయమును తెలుపగా వారి సత్యతను తెలుసుకున్న వారి దగ్గరి బంధువులు 30 మంది బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. అనగా అల్లాహ్ తాలా ఈ విధముగా కూడ తన అనుగ్రహములను కురిపిస్తూ సన్మార్గమును చూపును.

మరి కొందరు స్వప్నాలను చూసి అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తారు.

ఫ్రాన్స్‌కు చెందిన ఆసియా అను ఒక మహిళ ఇట్లు వ్రాసిరి. "నేను మీ ప్రీతిని పొందుటకు మరియు నన్ను కూడ మీరు మీ జమాఅత్ సభ్యురాలిగా గుర్తించుటకై నా బైఅత్‌కు ప్రేరేపించిన అంశాలను నేను మీకు వ్రాయుచున్నాను." మరల వారిట్లు వ్రాసిరి: "ఒక రోజు ఇంటర్నెట్‌లో రోజువారి అలవాటుగా క్రొత్త చానళ్ళను అన్వేషించు చుండగా నాకు అల్‌హివారుల్ ముబాషిర్ లింక్ లభించినది. అందులో యేసు మరణము గురించి చర్చ జరుగుచుండెను. నిస్సందేహమైన, గట్టి నమ్మకముతో కూడిన, మర్యాదగల, బలమైన, తిరస్కరించలేని వృత్తాంతములను విని ఆశ్చర్యానికి లోనైతిని. అందుకు కొన్ని రోజుల ముందు నేనొక స్వప్నములో ఇట్లు చూచితిని. నేనొక చీకటి బావిలో పడుచున్నాను. బావి గోడను నేను రెండు చేతులతో గట్టిగా పట్టుకున్నాను. కాళ్లు క్రింద వ్రేలాడుచున్నవి. కాని అకస్మాత్తుగా నేను పైకి చూడగా 3,4 పక్షులు కనిపించినవి. అవి చాలా తెల్లగా యున్నవి. కాని వాటి గురించి నాకు తెలియదు. ఆ పక్షులు నన్ను రక్షించుటకు ప్రయత్నించుచున్నవి." మరల వారిట్లు తెల్పిరి: "మొదట్లో ఈ స్వప్నము గురించి నాకేమియును అర్థము కాలేదు. కాని పక్షుల రూపంలో చూపబడిన వీరు హివార్ ప్యానల్ సభ్యులని నాకు తరువాత తెలిసినది. ప్రారంభములో ఈ జమాఅత్ స్థాపకులు మసీహ్ మౌవూద్ మరియు మహ్దీ మౌవూద్ గా ప్రకటించుకొన్నట్లు నాకు తెలియదు. అయినా కూడ ఎందుకో నాకు అనుమానంగానే ఉండేది. నేను జమాఅత్ పుస్తకములు ప్రత్యేకంగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను చదవాలని నిర్ణయించుకొంటిని. వాటిలో ఇస్లాంనకు వ్యతిరేకమైన ఏ విషయము నాకు కనిపించలేదు. ఇందుకు విరుద్ధముగా ఇస్లాం, ముస్లిములు, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పక్షమున ఆత్మ రక్షణకు పోరాడుచున్న వీరుడు నాకు కనిపించెను. ఆయా పుస్తకముల ద్వారా ఇస్లాం శత్రువులను భయపెట్టుచుండెను. అనంతరం నేను ఇస్తిఖార చేసినాను, రెండు రోజుల తరువాత నీ మిత్రురాలు ఒకరు స్వప్నం చూసినట్లు నాకు తెల్పినది. ఆ స్వప్నంలో నేను నా మిత్రురాలు ఇద్దరం మా అత్తగారి ఇంట్లో ఉన్నాము. ఆ ఇంట్లో అనేక గదులు గలవు, వాటిలో ఒక ప్రత్యేకమైన గది కోసం నేను అన్వేషించడం ప్రారంభించాను. ఫలితముగా ధారళముగా సూర్యరశ్మి పడు, ప్రకాశవంతమైన , సౌకర్యవంతమైన గది నాకు కనిపించినది. అప్పుడు నేను నా స్నేహితురాలితో ఈ గది చాలా భాగుంది. నేను ఇక్కడే ఉంటాను అని తెల్పినాను. జమాఅత్‌లో చేరడమే శ్రేయస్కరము అని నేను ఈ స్వప్నం ద్వారా గ్రహించాను, అందుకే వెంటనే బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించితిని."

తుర్కీ నుండి ఒక మహిళ మీరా గారిట్లు తెలిపిరి. "నేను నా బైఅత్ చేసిన విషయములను తెలుపదలచితిని. 2010 సం॥లో జమాఅత్ గురించి తెలసినది. అనంతరం నాకు జమాఅత్‌ను స్వీకరించు భాగ్యము లభించినది. నా భర్త ఎమ్.టి.ఏ. అల్ అరబియ్య కార్యక్రమాలను చాలా ఉత్సాహముగా చూసేవారు. కనుక నేను కూడ చూడసాగితిని. వారు లేనప్పుడు కూడ నేను ఎమ్.టి.ఏ.చూసే దానిని. అందుకే నా భర్త చాలా ఆలోచించిన తరువాతనే బైఅత్ చేయమని ప్రోత్సహించేవారు. కాని నేను ఇంత పెద్ద బాధ్యతను తీసుకోలెనని సమాధానము ఇచ్చె దానిని. మాది పెద్ద కుటుంబము. కావున బాధ్యతలు కూడ చాలా ఉన్నాయి. ఆ తరువాత ఒకరోజు నేను దజ్జాల్ గురించి జమాఅత్ సిద్ధము చేసిన సంక్షిప్త చిత్రమును చూచితిని. పవిత్ర ఖుర్ఆన్ విశ్లేషణ, ప్రశ్నోత్తర కార్యక్రమాలు అన్ని గతములో వినని విధముగా చాలా తెలివితో కూడిన, వివేకవంతమైనవిగా కనపించెను. కనుక ఇంకా ఎక్కువగా ఎమ్.టి.ఏ.ను చూడసాగితిని. హివార్ ప్రసారాలను అధికముగా చూడడం ప్రారంభించితిని. తహజ్జుద్ నమాజ్ కూడ చదవడం మొదలు పెట్టితిని. అనంతరం ఒక రోజు అబ్దుల్ ఖాదిర్ ఔది గారు పర్యటించి నప్పుడు నేను బైఅత్ చేసితిని. తరువాత నా కోడలు, కొడుకులు కూడ బైఅత్ చేసితిరి. జమాఅత్ అంశముల గురించి మేము చర్చించుకొంటూ ఇదే నిజమైన ఇస్లాం అని మాట్లాడుకునే వాళ్ళము. బైఅత్ చేసిన రోజు నేను స్వప్నములో ఇట్లు చూచితిని. నేను కహ్ఫ్ అధ్యాయములోని సూక్తులను చదువుచున్నాను. మమ్ములను దజ్జాల్ నష్టముతో అల్లాహ్ తఆలా రక్షించునని, ఇమామ్ మహ్దీ సహాయకులలో నేను చేరుతానని నాకు నమ్మకం కలిగెను. విశ్వాసము ప్రసాదించినందుకు అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపుచున్నాను. ఈ బాధ్యతను నెరవేర్చుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించాలని దుఆ చేయగలరు." ఈ విధముగా వీరే స్వయముగా తమ సంఘటనలను గూర్చి వివరిస్తూ, వారి పటిష్టత కోసం దుఆలు చేయమని వేడుకోసాగిరి.

అల్లాహ్ క్రొత్త జమాఅత్‌లను ఎలా సిద్ధము చేయుచున్నాడో తెలుసుకొనుటకు క్రొత్త జమాఅత్‌ల స్థాపన గురించి కొన్ని సంఘటనలు గలవు. వాటిని నేను మీ ముందు ప్రస్తావించెదను. "అబ్దుల్ ఖుద్దూస్ బెనిన్ ముబల్లిఘ్ గారిట్లు వ్రాసిరి. జకరియా ముఅల్లిమ్ గారు ప్రచారము కొరకు ఒక గ్రామానికి వెళ్ళిరి. ఇప్పుడు పనుల నిమిత్తం ప్రజలు బయటికి వెళ్ళిపోయారు, మీరు శుక్రవారము వచ్చినచో ప్రజలు గుమికూడగలరని ఒక వ్యక్తి తెలిపెను. కనుక ముఅల్లిమ్ గారు శుక్రవారము మరల పోయిరి. ముఅల్లిమ్ గారు మస్జిదులో ప్రవేశించగానే రెండు రకాతులు నఫిల్ చదివిరి. ఇమామ్ గారు, ఆ గ్రామ కమిటి అనుమతితో ప్రచారము మొదలు పెట్టిరి. ఫాతిహా అధ్యాయ విశ్లేషణతో పాటు ఇమామ్ మహ్దీ ఆగమనము గురించి ముఅల్లిమ్ గారు ప్రసంగించిరి. ప్రసంగించు చుండగా ప్రజలు అల్లాహు అక్బర్ అని నినాదించిరి. ప్రచారము ముగిసిన తరువాత ఆ మస్జిద్ కమిటి అధ్యక్షుడు ఇట్లనెను. నేను ముస్లింగా పుట్టినప్పటికి నేటి వరకు ఫాతిహా అధ్యాయ విశ్లేషణ ఈ విధముగా ఎన్నడు వినలేదు. అహ్మదియ్య జమాఅత్ బోధన ఇదే అయినచో నేనందరికి శుభాకాంక్షలు తెలుపుచున్నాను. మేమీ జమాఅత్‌ను స్వీకరించుచున్నాము. కనుక ఇమామ్‌తో సహా ఆ గ్రామ ముస్లిములందరు అహ్మదియ్య జమాఅత్‌లో చేరిరి. ఈ విధముగా ఒక క్రొత్త జమాఅత్ ఏర్పడెను." మరల వారిట్లనిరి: "ఆ గ్రామ మౌల్వీ గారు ఈ విషయంపై చాలా వ్యతిరేకతను ప్రదర్శించ సాగెను. పైగా మన ముఅల్లిమ్ గారు సెలవులపై

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హెూటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

తమ స్వగ్రామమునకు వెళ్ళగా అక్కడి మౌల్వీ ఫోన్ చేసి ఇకపై నీవు ఈ గ్రామానికి గాని, ఈ మస్జిద్‌కు గాని రాకూడదని హెచ్చరించిరి. కొన్ని రోజుల తరువాత మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య బెనిన్ జాతీయ సమావేశాలకు అక్కడి నవ యువకులను ఆహ్వానించుటకు మన ముఅల్లిమ్ గారు ఆ గ్రామానికి వెళ్ళగా అక్కడి మౌల్వీ గారు ఆ గ్రామ నవ యువకులను ఇజ్తిమాలో పాల్గొనకుండా అడ్డుకోసాగెను. అయినా ఆ నూతన అహ్మదీ నవ యువకులు ఆ గ్రామ మౌల్వీ మాటలను లెక్క చేయకుండా అందరు జాతీయ ఇజ్తిమాలో పాల్గొనిరి." ఈ విధముగా కూడ అల్లాహ్ తాలా వ్యతిరేకించు మౌల్వీలను అవమాన పర్చును. నూతన జమాఅత్‌లను ఏర్పాటు చేసెను.

క్రొత్త జమాఅత్ ఏర్పాట్లలో భాగంగా మరో సంఘటన గలదు. అది అరూషా ప్రాంతానికి చెందినది. మురబ్బి గారిట్లు వ్రాసిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము ఒక క్రొత్త ప్రాంతములో అహ్మదియ్యత్ ఏర్పడినది. సామె జిల్లాలోని ఒక గ్రామము కిస్వానిలో గతములో ఒక్క అహ్మదీ కూడ లేకుండెను. ఇక్కడికి పదే పదే వచ్చే అనుగ్రహము లభించెను. తరచుగా కరపత్రములు పంచిపెట్టబడెను. ఇలాగే జమాఅత్ పత్రికలు, పుస్తకములు కూడ ఈ గ్రామములో పంచి పెట్టబడెను. ఫలితముగా నేడు బైఅత్‌లు కావడం మొదలయ్యెను. అంతేకాక అధికారికంగా జమాఅత్ ఏర్పడినది. అల్లాహ్ తఆలా కృపానుసారము మస్జిద్ కొరకు ఇక్కడ ప్లాట్ కొనుగోలు చేయబడుచున్నది. మస్జిద్ నిర్మాణము కొరకు స్థానిక జమాఅత్ సభ్యులు స్వయముగా ఇటుకలు సిద్ధము చేయుచున్నారు. కాని దీనికి తోడు ఇతర ముస్లిముల నుండి వ్యతిరేకత కూడ మొదలైనది. వ్యతిరేకులు జమాఅత్‌నకు విరుద్ధముగా అశాంతిని సృష్టించుచు అమర్యాదగా ప్రవర్తించుచున్నారు. మేము నిర్వహకులతో అనుమతి తీసుకొని గ్రామములో చర్చకు అనుమతి తీసుకున్నాము. గ్రామమంతటా ప్రకటన చేశాము. సున్నీ మౌల్వీలు తమను తాము సత్యులని భావించుచున్నచో వచ్చి అందరి సమక్షములో చర్చించాలని ఆహ్వానము కూడ అందించినాము. కనుక నిర్ణీత కార్యక్రమము ప్రకారము చర్చ కూడ జరిగెను. చాలా మంది అహ్మదియేతరులు ఇందులో పాల్గొన్నారు. కాని ఒక్క సున్నీ మౌల్వీ కూడ హాజరు కాలేదు. కావున మౌల్వీల వద్ద అశాంతి సృష్టించడం తప్ప మరేమి లేదని ప్రజలకు తెలిసిపోయినది.

అనేక మార్గాల ద్వారా అల్లాహ్ తాలా ప్రజలకు మార్గదర్శకం చేస్తుంటాడు. వాస్తవానికి వారు కూడ ధార్మికత వైపు ఆసక్తిని కల్గి ఉన్నారు. ఇలాంటి ఒక విషయంను గూర్చి బుర్కీనాఫాసు అమీర్ గారిట్లు వ్రాసిరి. నాబీర్ అను ఒక గ్రామములో ప్రచారము చేయబడెను. అల్లాహ్ తఆలా కృపానుసారము పెద్ద సంఖ్యలో ప్రజలు బైఅత్ చేసిరి. అక్కడి ఒక మస్జిద్‌లో ముఅల్లిమ్ గారిని నియమించడం జరిగినది. క్రమం తప్పకుండా జుమా నమాజ్ కూడ కొనసాగుచుండెను. కాని అహ్మదియేతర మౌల్వీలు అలజడి సృష్టించసాగిరి. జుమా ప్రసంగం కొనసాగుచుండగా మస్జిద్‌లోకి వచ్చి ప్రజలు అహ్మదియ్యత్‌ను వీడాలని అల్లరి చేసెవారు. అయినా కూడ జమాఅత్ సంఖ్య పెరుగుచు పోయెను. తుదకు మౌల్వీలు ఏమి చేయలేక అహ్మదియ్య జమాఅత్ మస్జిద్‌నకు ఎదురుగా మరొక మస్జిద్‌ను నిర్మించిరి. అహ్మదియ్య మస్జిద్ జానమాజులు నిల్వ పెట్టుకునే స్టోర్ గదిగా మిగులును, అక్కడికి నమాజ్ చదువుటకు ఎవరు రారని ప్రచారం చేసుకునేవారు. కాని వారి ప్రచారానికి పూర్తి భిన్నముగా అక్కడి వాతవరణం నెలకొనెను. వారి మస్జిద్‌లో కేవలం మస్జిద్ నిర్మాణకర్త బంధువులు మాత్రమే నమాజ్ చదువసాగిరి. మన మస్జిద్‌లో అల్లాహ్ తఆలా కృపానుసారము నమాజ్ చదివేవారి సంఖ్య పెరుగుచున్నది. ఆ చిన్న మస్జిద్‌లో జుమా నమాజు చదువుటకు సుమారు 200 నుండి 250 మంది వరకు వస్తున్నారు.

దుఆలను ఆమోదించు దృశ్యములను అల్లాహ్ తఆలా ఇలా కూడ చూపును. బేనిన్ జమాఅత్ ముబల్లిఘ్ అన్సర్ గారిట్లు వ్రాసిరి. ఆసియూ అను గ్రామములో సుమారు రెండు వందల మంది బైఅత్ చేసిరి. ఈ గ్రామములో ఇప్పుడు ప్రతి శుక్రవారము, మంగళవారము శిక్షణ తరగతులు జరుగుచున్నవి. ఆ గ్రామానికి సమీపంలో గల మరో గ్రామ అధ్యక్షుని కుమార్తె తీవ్ర వ్యాధికి గురైనది. వ్యాధి వలన పూర్తిగా అచేతన స్థితిలోకి చేరుకొనెను." మరల వారిట్లు వ్రాసిరి: " ఒక రోజు మేము ఆ గ్రామానికి వెళ్ళినప్పుడు ఆసియూ గ్రామ సదర్ గారు ఆ అమ్మాయి కోసం దుఆ చేయమని, ఖలీఫా గారి సన్నిధిలో కూడ దుఆ లేఖను వ్రాయమని తమ అభిప్రాయమును తెల్పిరి." అందుకు మన ముబల్లిఘ్ గారు దుఆ కోసం నాకు లేఖ కూడ వ్రాసిరి. మరల వారిట్లు వ్రాసిరి "మరుసటి రోజు మేము ఆ గ్రామానికి చేరుకోగా ఆ గ్రామస్థులు అమ్మాయి మాట్లాడడం, కదలడం లేదని, ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించినా ఎలాంటి ప్రయోజనం కలుగలేదు. తుదకు నిరాశకు గురై తిరిగి ఇంటికి తీసుకవచ్చారని తెల్పిరి. ఆ తరువాత ఆ అమ్మాయి తల్లిదండ్రులు ఒక మౌల్వీని పిలువగా అతడు అమ్మాయి కోసం దుఆ చేసి అందుకు బదులుగా 40 వేల ఫ్రాంక్ (రూపాయలు) ఒక మేకపోతు తీసుకొనెను. అయినా కూడ ఆ అమ్మాయికి ఎలాంటి స్వస్థత చేకూరలేదు. అందుకని వారు మరొక మౌల్వీని పిలువగా అతడు కూడ ఇంతే పెద్ద మొత్తములో నగదు తీసుకున్నా కూడ ఫలితంలో మాత్రం ఎలాంటి తేడా రాలేదు. ఈ విధముగా మౌల్వీలతో వారు నిరాశకు గురైరి. ఆమె చని పోవునని భావించి ఆమె తండ్రికి అప్పగించిరి. ఆ తరువాత అమ్మాయి తండ్రి దుఆ చేయమని జమాఅత్‌కు విన్నవించుకొనిరి. నాకు కూడ ఒక లేఖ వ్రాసిరి. ఫలితముగా ఆ మరుసటి రోజునే అమ్మాయి కదలడం, మాట్లాడడం ప్రారంభించెను. రెండవ రోజు నాటికి వ్యాధి పూర్తిగా మాయమైపోయెను. ఆమె బ్రతుకునని ఎవరు ఊహించలేదు. కానిప్పుడు ఆ అమ్మాయిని చూచి గతములో వ్యాధికి గురైనదని ఎవరు గ్రహించలేరు. ఇది కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక నిదర్శనము.

మరల బుర్కీనాఫాసు మన ముఅల్లిమ్ సిందే కరీం గారు ఇట్లు

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوۡ تَقَوَّلَ عَلَيۡنَا بَعۡضَ الۡاَقَاوِيۡلِ ۙ لَاَخَذۡنَا مِنۡهُ بِالۡيَمِيۡنِ ۙ ثُمَّ لَقَطَعۡنَا مِنۡهُ الۡوَتِيۡنَ

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరఫున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

**Fazal Homeo Clinic**
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

వ్రాసిరి: జమాఅత్ సందేశంను అందించుటకు మేము ఒక గ్రామమునకు వెళ్ళినాము. అక్కడికి చేరుకున్న పిదప ఆయా గ్రామస్థులను ప్రచారం కోసం అనుమతిని అడుగగా ఆ గ్రామ మస్జిద్ ఇమాం గారు మీ జమాఅత్‌కు చెందిన ముఅల్లిమ్‌లు గతంలో కూడ మా గ్రామములో ప్రచార కార్యక్రమము నిర్వహించారు. ఫలితముగా అధికులు జమాఅత్‌ను స్వీకరించారు. కాని గ్రామస్థులు మరి కొందరు ఉన్నారు కావున వారికి కూడ జమాఅత్ సందేశమును అందించమని మమ్ము ప్రోత్సహించిరి. ఆ విధముగా చాలా సమయం వరకు గ్రామస్థులతో ప్రశ్నోత్తర కార్యక్రమము నిర్వహించడం జరిగింది. చివరికి ఆ గ్రామ పెద్దలలో కొందరు మేము అహ్మదియ్యత్‌ను స్వీకరించాము గాని మా మదిలో కొన్ని సందేహాలు ఉండేవి, కాని నేడు ఆ సందేహాలు పూర్తిగా నివృత్తి అయినాయి. అంతేగాకా మీరు అలసిపోకుండా క్రమముగా ఈ కార్యక్రమమును నిర్వహిస్తున్నారు. పైగా నేడు ఇస్లాం ధర్మమునకు నిస్వార్థముగా సేవలందించుటను కూడ మేము చూస్తున్నాము. కావున మేము కూడ మీ వెంటే ఉంటామని తమ అభిప్రాయాలను ముక్త కఠంతో తెల్పిరి. ఆ తరువాత ఆ గ్రామ మస్జిద్ ఇమాం గారు ఆ గ్రామ ప్రజలతో గతంలో బైఅత్ చేయని వారు నేడు బైఅత్ చేయగలరని సూచించగా ఆ గ్రామస్థులలో 73 మంది బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి.

అల్లాహ్ తాలా నేడు వారి హృదయాలను తెరుస్తున్నచో, వారికి స్వచ్ఛమైన ఇస్లాంను స్వీకరించు భాగ్యమును కల్పించుచున్నచో ఇది అంతయు అల్లాహ్ అనుగ్రహముగానే భావించవచ్చును. అంతేగాని అక్కడే ఈ విధముగా ఎందుకు జరుగుచున్నాయి? అని ఎవరు ప్రశ్నలు వేయకూడదు. ఒకవేళ అక్కడ జరుగుచున్నచో అందుకు గల కారణం వారికి ధార్మికత వైపు శ్రద్ధ గలదు. వారు రాత్రి వేళలలో అధిక సమయం ధార్మిక సమావేశాలకు కేటాయిస్తారు. ఇక్కడ అంత సమయంను ధార్మిక సమావేశాలకు వెచ్చించుటకు ఎవరికి ఆసక్తి లేదు.

భారత దేశ నాయిబ్ నాజిర్ దావతె ఇలల్లాహ్ ఇట్లు వ్రాసిరి. లఖీమ్ పూర్ పట్టణములో అబ్దుస్సత్తార్ గారు అను మిత్రునితో చాలా కాలము తరువాత సంప్రదింపులు ఏర్పడి, వారితో భేటి జరిగినది. కలిసినప్పుడు వారు భోరున విలపించి ఇట్లు తెలిపిరి. మేము కిరన్‌పూర్ గ్రామములో నివసించే వారము. మాకు 50 ఎకరాల పంట పొలముండెను. మంచి వ్యాపారముండెను. 12 సం॥ల క్రితం బైఅత్ చేసి మేము జమాఅత్‌లో చేరినాము. బైఅత్ తరువాత తీవ్ర వ్యతిరేకత ఎదురయ్యెను. వ్యతిరేకులు మా ఇంటిపై రాళ్లు విసిరిరి. మమ్ములను మా గృహము నుండి వెళ్ళగొట్టిరి. నా కొడుకును కొట్టి తీవ్రముగా గాయపరచిరి. నా భార్య చెయ్యి విరగ్గొట్టిరి. తీవ్ర వ్యతిరేకత వలన గృహము, భూమిని అతి తక్కువ ధరకు విక్రయించి అక్కడి నుండి వలస వచ్చితిమి. వ్యాపారమంతా నాశనమైపోయినది. అక్కడి నుండి మేము లఖీమ్‌పూర్ పట్టణమునకు వలస వచ్చి, ఒక చిన్న గృహములో జీవనం కొనసాగిస్తున్నాము. అయినను వ్యతిరేకులు మమ్ములను వదల లేదు. ఇక్కడికి కూడ చేరి పట్టణ ముస్లిములలో ద్వేషము నింపిరి. పట్టణంలోని ఏ ఒక్క ముస్లిం కూడ మాతో మాట్లాడేవారు కాదు. రాక పోకల సమయమున మమ్ములను ఇబ్బందికి గురి చేసేవారు. అంతలోనే జమాఅత్‌తో మా సంబంధములు తెగిపోయినవి. కాని అహ్మదియ్య జమాఅత్ సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము అల్లాహ్ తఆలా మాకు చూపెను. మా వ్యతిరేకతలో ముందుండే వ్యతిరేకులు ఒక వివాహములో పాల్గొనుటకు ఒక బస్సులో ప్రయాణించుచుండిరి. వారి బస్సు రైల్వే గేట్ దాటుచుండగా అకస్మాత్తుగా ఒక రైలు వారి బస్సును ఢీకొనెను. ఫలితముగా ఆ దుర్ఘటణలో వ్యతిరేకులకు చెందిన 28 మంది ప్రమాధ స్థలంలోనే మృతి చెందిరి. మిగిలిన వారు తీవ్ర గాయాల పాలైరి. మనషులు గుర్తించని విధముగా వారి శవములు చెల్లా చెదురయ్యెను. శరీర భాగాలు ముక్కలు ముక్కలుగా దూరం వరకు ఎగిరి పడినవి. వ్యతిరేకుల ఒక్కొక్కరి కుటుంబములో తొమ్మిది మంది చొప్పున మృతి చెందిరి. ఈ సంఘటన గురించి మాకు తెలియగా క్షతగాత్రులను పరామర్శించుటకు మేము ఆసుప్రతికి వెళ్ళితిమి. వ్యతిరేకుల బంధువులు సిగ్గుతో ముఖము దాచుకొనసాగిరి." మరల వారు ఇట్లు వ్రాసిరి: "ఈ దుర్ఘటన తరువాత లఖీమ్ పూర్ పట్టణ పెద్ద మస్జిద్‌లోని ఒక మౌల్వీ మిగిలిన వ్యతిరేకులను మరియు అబ్దుస్సత్తార్ గారి కుటుంబసభ్యులను సమావేశపర్చి, మీరు ఈ అహ్మదీయులను క్షమాపణలు అడగండి. వీరి బహిష్కరణను రద్దు చేయండి అని అందరికి సర్దిజెప్పెను. ఫలితముగా ఈ దుర్ఘటన తరువాత వ్యతిరేకత తగ్గిపోయెను. జమాఅత్‌తో సంప్రదింపులు లేకపోయినా మేము మాత్రం మనస్ఫూర్తిగా అహ్మదీయులుగానే మిగిలి ఉంటిమని తెల్పిరి. అంతేగాకా మరల సంప్రదింపులు కొనసాగినందుకు సంతోషించి, అందరు మరల బైఅత్ చేసిరి." మనస్ఫూర్తిగా ఒక్కసారి అహ్మదీయులైన వారి విశ్వాసమును అల్లాహ్ తఆలా ఈ విధముగా దృఢపరచును.

కోసూసుకు చెందిన ముబల్లిఘ్ గారు ఇట్లు వ్రాసిరి: " షిఫ్‌చిత్ క్రాంచిసి అను ఒక ప్రముఖ ముస్లిం ధార్మిక పండితుడు చాలా కాలం నుండి దేశ రాజధానికి చెందిన పెద్ద మస్జిద్‌కు ఇమాంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. ఆ దేశ విశ్వవిద్యాలయంలో ఇస్లామీయ శాఖలో ప్రొఫేసర్‌గా కూడ పని చేయుచున్నారు. దేశంలోనే చాలా పేరు గాంచిన వ్యక్తి. అతడు చాలా క్రితం రేడియో మొ॥ ప్రసార కార్యక్రమాలలో జమాఅత్ అహ్మదియ్యకు వ్యతిరేకముగా ఎంతో ఉద్రేకభరితమైన ప్రసంగాలు చేసెను. అంతేగాకా ఇంటర్నెట్ ద్వారా కూడ జమాఅత్‌కు వ్యతిరేకముగా ప్రసంగాలు చేసెను. అందుకు అల్లాహ్ తాలా ఈ విధముగా అతనితో ప్రతికారం తీర్చుకొనెను. ముందుగా అతని ప్రవర్తన సరిగా లేదని అతనిని విశ్వవిద్యాలయం నుండి తొలిగించిరి. ఆ తరువాత అతడు ఉగ్రవాదులకు స్థవరం కల్పించాడని, నల్ల ధనమును కూడబెట్టినాడని ఆరోపణలు వెల్లువెత్తడంతో పోలీసులు అతనిని అదుపులోకి తీసుకున్నారు. చాలా రోజుల వరకు జైలులో పెట్టినారు. ఫలితముగా అతనిని జామిఅ మస్జిద్ ఇమాం స్థాయి నుండి కూడ తొలిగించిరి. అతనికి అప్పగించిన బాధ్యతలన్ని అతని నుండి వెనుకకు తీసుకోవడం జరిగింది. ఇతడే గాకా మరి కొందరు ఇమాంలు దేశంలో అప్పుడప్పుడు జమాఅత్‌కు వ్యతిరేకముగా ఉద్రేకభరితమైన ప్రసంగాలు చేస్తు దేశ శాంతి భద్రతలకు విఘాతం కల్గించేవారు. ఫలితముగా వివిధ మతాల మధ్య విభేధాలు సృష్టిస్తున్నారని, సమాజంలో అలజడి రేపుచున్నారని ఈ సంవత్సరం వారందరిని కూడ అదుపులోకి తీసుకొని జైలుకు పంపించడం జరిగింది. మరల వారిట్లు వ్రాసిరి: దేశంలో ఎంతో గౌరవ మర్యాధలను పొందిన ఇమాంలకు ఇంతటి దారుణమైన అవమానం జరిగినట్లు నేటి వరకు ఎప్పుడు జరగలేదు. ఈ చర్యలు దేశంలో






గల అహ్మదీయుల విశ్వాసం పటిష్టమవడం కొరకు ఎంతగానో దోహదపడునట్లు అల్లాహ్ తాలా మార్గములను సుగుమం చేసెను.

ఇంతకు ముందు భారత దేశంనకు చెందిన నూతన అహ్మదీయులు వ్యతిరేకతను ఎదుర్కొని కూడ విశ్వాసముపై పటిష్టముగా నిలిచిన ఒక ఉదాహరణను నేను మీకు తెలిపినాను. ఇలాంటి మరో ఉదాహరణ కూడ భారతదేశంలోనే గలదు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రములోని ఒక గ్రామములో ముస్లింలందరు బైఅత్ చేసిరి. కాని తీవ్ర వ్యతిరేకత వలన అందరు దూరమైరి. కాని ఒక మిత్రులు ముహమ్మద్ హనీఫ్ గారు అహ్మదియ్యత్‌పై స్థిరముగా నిలిచిరి. వ్యతిరేకులు వారిని తీవ్ర ఇబ్బందికి గురి చేసిరి. కాని వారు తమ విశ్వాసమును రక్షించుకొనిరి. ఇంతలోనే హనీఫ్ గారి కుమారుడు మృతి చెందెను. వ్యతిరేకులు వారి కుమారుని అంత్యక్రియ ప్రార్థన చదువుటకు, గోరీలలో సమాధి చేయుటకు నిరాకరించిరి. అహ్మదియ్యత్‌ను వీడితేనే మేము మీ కుమారుని అంత్యక్రియ ప్రార్థన చదువుతాము, గోరీలలో సమాధికి అనుమతిస్తామని తెల్పిరి. కాని హనీఫ్ గారు స్థిరముగా నిలబడిరి. తమ పిల్లలతో కలిసి అంత్యక్రియ ప్రార్థన చేసి తమ గృహ ఆవరణలోనే సమాధి చేసిరి. జమాఅత్‌తో మరల సంప్రదింపులు ఏర్పడినప్పుడు విలపించుచు మరల కుటుంబ సభ్యులందరు బైఅత్ చేసిరి. మీరు కేంద్రమును ఎందుకు సంప్రదించలేదని వారిని అడగగా వారిట్లు తెలిపిరి. లఖ్నోలో యున్న ఖాదియానీల కేంద్రము అంతమైనది, వారి మదర్సా మూయబడినది, అక్కడ ఇప్పుడెవరు లేరని మాకు చెప్పబడెను. ఖాదియాన్ చిరునామా మా వద్ద లేకుండెను. అయినను విశ్వాసములో గట్టిగా నిలిచిరి. వారికి అల్లాహ్ తఆలా మార్గదర్శనము ఇవ్వదలచెను. అందుకే విశ్వాసముపై నిలబెట్టెను. స్వార్థము కొరకు అహ్మదీయులైనవారందరు అహ్మదియ్యత్‌ను వీడిరి.

అయివరి కోస్ట్‌లో కూడ జమాఅత్‌ను స్వీకరించినందుకు కొందరిపై దౌర్జన్యం చేయబడింది. బంబో సేక్ అనే ఒక మిత్రులు అహ్మదియ్యత్‌ను స్వీకరించిన పిదప తమ సోదరులకు లేఖ ద్వారా వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించిన విషయమును తెలియజేసిరి. కాని వారి సోదరులు ఒకవేళ మూడు రోజులలో నీవు జమాఅత్‌ను వీడి మరల ఇస్లాంను స్వీకరించనిచో ఇస్లాం ధర్మ శాస్త్రము ప్రకారం నీ తల నరికివేయుదుమని హెచ్చరిస్తూ సమాధాన లేఖ వ్రాసరి. అదే విధముగా అతని వ్యాపార మిత్రుడు వహాబి వర్గముకు చెందిన వాడైనందున అతడు కూడ తన మిత్రుని వాటా అతనికి ఇచ్చేసి ఆ వ్యాపారం నుండి వెల్లగొట్టెను. అయినా కూడ ఆ మిత్రుడు ఎలాంటి నష్టానికి గాని, కష్టానికి గాని భయపడలేదు. అహ్మదియ్యత్‌పై స్థిరముగానే ఉన్నాడు.

నేడు అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో ఎం.టి.ఏ ద్వారా ప్రపంచములో గల వారితో సంప్రదింపుల పరంపరకు మార్గములను సుగుమం చేసెను. నా జుమా ప్రసంగాలను కేవలం అహ్మదీయులే గాకుండా అహ్మదీయేతరులు, ముస్లిమేతరులు కూడ వింటూ ఉంటారు. ఈ విషయంతో అనుబంధము గల ఒక సంఘటనను తెల్పుచూ ఫ్రాన్స్‌కు చెందిన జాతీయ అధ్యక్షుల వారు ఇట్లు వ్రాసిరి: దానియాల్ అనే ఒక మిత్రుడు బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించెను. తనను గూర్చి పరిచయం చేసుకుంటూ బైఅత్ చేయుటకు ముందు ఫ్రాన్సిస్‌కు చెందిన మా యూటె అయిలాండ్ అనే దీవులలో నివాసం ఉండేవాడినని వారు తెల్పిరి. వారు మాయూటేలో ఏ మస్జిద్‌లో నమాజ్‌లు సల్పేవారో ఆ మస్జిద్ ఇమాం నా జుమా ప్రసంగాలు ఎం.టి.ఏ ద్వారా వినేవాడు. ఒక జుమా ప్రసంగంలో నేను హజ్రత్ యేసు మరణించినాడని ప్రస్తావించాను. మరల దానియాల్ గారిట్లు తెల్పిరి. ఈ విషయం పట్ల నేను చాలా ఆకర్షితుడినైనాను. ఆ మస్జిద్ ఇమాం మాకు జమాఅత్‌ను గూర్చి పరిచయం చేసెను." అక్కడి ఇమాం చాలా మంచి వాడు. స్వార్థం అతనిలో ఏ మాత్రం లేకుండెను. మరల వారిట్లనిరి: " మీకు సన్మార్గం చూపుమని అల్లాహ్ తాలాతో దుఆ చేయమని ఆ ఇమాం మాకు తెల్పెను. ఈ విషయం నాపై చాలా ప్రభావంను చూపెను. అంతేగాకుండా జమాఅత్ అహ్మదియ్యకు చెందిన సమాచారాన్ని ప్రోగు చేయ్యమని కూడ సలహానిచ్చిరి. అందువలన మేము హజ్రత్ యేసు మరణంనకు సంబంధించిన సమాచారాన్ని సేకరించడం ప్రారంభించాము. ఆ సమాచారమంతయు ఫ్రెంచ్ భాషలో గలదు. అదే విధముగా హజ్రత్ యేసు మరణంనుకు చెందిన కొన్ని జమాఅత్ వీడియోలు కూడ మాకు లభించాయి. అదే విధముగా హజ్రత్ యేసు మరణంకు చెందిన జుమా ప్రసంగము కూడ మాకు యూటూబ్‌లో ఫ్రెంచ్ భాషలో లభించింది. ఆ తరువాత నేను బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరినాను." మరల ఫ్రెంచ్ జాతీయ అధ్యక్షుల వారు మరల ఇట్లు వ్రాసిరి: " ఆ నూతన అహ్మదీయుడు మాయూటేలో గల ఇమాంతో మన ముబల్లిఘ్‌తో సంప్రదింపులు కొనసాగిస్తున్నారు. ఫలితముగా ఆ ఇమాంకు ఫ్రెంచ్ భాషలో జమాఅత్ పుస్తకాలు అందించడం జరిగింది. ఫలితముగా ఆ ఇమాం అల్లాహ్ తాలా అనుగ్రహము వలన తనతో పాటు 70 మందిని బైఅత్ చేయించి అహ్మదియ్యత్‌లో చేర్పించిరి. అల్లాహ్ తాలా అనుగ్రహము వలన కొన్ని వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆ చిన్న పాటి దీవులో ఎం.టి.ఏ ద్వారా జమాఅత్ సందేశం చేరినది. ఎం.టి.ఏ ద్వారా కూడ అల్లాహ్ తాలా మనపై ఎంతో ఉపకారం చేశాడు.

ముస్లిం మేతరులపై జమాఅత్ పుస్తకాల ప్రభావం ఏవిధముగా ఉంటుందో తెల్పుచూ కాంగో బ్రెజిల్ నుండి మన ముఅల్లిమ్ గారు ఇట్లు వ్రాసిరి: " ఓం బీమా అనే ఒక నూతన అహ్మదీయుడు తాను బైఅత్ చేయుటకు గల కారణాలను ఇట్లు తెల్పిరి: ఒక రోజు నేను మా చిన్న సోదరుని ఇంటికి వెళ్ళినాను. వారి వద్ద ఫ్రెంచ్ భాషలో గల హజ్రత్ యేసు గారి సత్య కథనము అనే నామము గల ఒక పుస్తకమును చూశాను. నేను వారి నుండి ఈ పుస్తకమును చదువుటకు తీసుకున్నాను. ఆ తరువాత నేను మా ఫాధ్రితో ఈ పుస్తకమును గూర్చి వివరించగా వారు అలా వెనుకా ముందు ఆలోచించకుండా ఇలాంటి పుస్తకాలను చదవకూడదని, తద్వారా విశ్వాసం క్షీణించునని హెచ్చరించిరి. కాని నేను వారి మాటలను లెక్కచేయకుండా ఆ పుస్తకమును చదవగా నా కన్నులు తెరుచుకున్నాయి. అంతేగాకా ఫాధ్రిలు మన వద్ద అనేక విషయాలు దాస్తున్నారని నేను గ్రహించాను. నేను మరల ఆ పుస్తకమును చదువాను, బైబిల్‌లో గల ఆధారాలను పరిశీలించాను. ఆ తరువాత నేను అహ్మదియ్యత్‌ను స్వీకరించిన నా సోదరున్ని సంప్రదించి ఈ పుస్తకము ఎక్కడిది? నీకు ఎవరు ఇచ్చారు? అని ప్రశ్నించగా ఇది జమాఅత్ అహ్మదియ్య ప్రచురించిన పుస్తకమని, నేను కొన్ని రోజుల వరకు జమాఅత్ అహ్మదియ్య జాతీయ కేంధ్ర మిషన్ హౌజ్‌కు వెళ్ళుచున్నాని, అక్కడి నుండి జర్మని వార్షిక జల్సాకు వెళ్ళుచున్నాని, కావున నీవు కూడ నాతో పాటు ఆ కార్యక్రమాలలో పాల్గొని, వీరు ఎలాంటి వారో స్వయముగా తెలుసుకోమ్మని, ఇస్లాంను గూర్చిన ప్రశ్నలను కూడ అక్కడే అడగమని సలహా ఇచ్చెను. వారి సూచన మేరకు మేము మిషన్ హౌజ్‌కు చేరుకున్నాము, ఆ తరువాత జల్సా సాలాన జర్మనిలో పాల్గొన్నాను. మరల నన్ను ఉద్దేశిస్తూ వారిట్లు వ్రాసిరి. అక్కడ నేను మీ ప్రసంగాలను విన్నాను. అవి నన్ను పూర్తిగా మార్చి వేసినవి. ఆ తరువాత జల్సా సాలాన జర్మనిలోనే అల్లాహ్ తాలా కల్పించిన అనుగ్రహము వలన బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించాను. మరల వారిట్లు తెల్పిరి. నేను ఇప్పుడు చాలా సంతోషంగా ఉన్నాను. అంతేగాకా జీవితానికి ఒక లక్ష్యము ఉంటుందని నేను గ్రహించాను, ఆ లక్ష్యాన్ని నేను నేడు చేరుకున్నాను.

బైఅత్ చేసిన తరువాత ప్రజలలో అసాధారణ మార్పు ఏర్పడుతుంది. ఉజ్బెకిస్తాన్‌లో క్రొత్తగా బైఅత్ చేసిన ఒక మిత్రులు జహీర్ వాహిద్ గారిట్లు తెలిపిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విశ్లేషించిన ఫాతిహా అధ్యాయపు విశ్లేషణ చదివిన తరువాత నమాజ్ చదువు నా విధానమే మారిపోయినది. గతములో నాకు లభించని మాధుర్యం నేడు నాకు

లభిస్తున్నది. ప్రత్యేకించి ఉపకారము (ఇహ్సాన్) గురించి తెలుపబడిన హదీసు ద్వారా నేను చాలా ప్రయోజనం పొందుచునన్నాను. వాస్తవానికి గతములో నాకు ఈ హదీస్ అర్థమయ్యేది కాదు.

కోసూకు చెందిన ముబల్లిఘ్ గారిట్లు వ్రాసిరి. నూతన అహ్మదీయులు స్వచ్ఛతలో, త్యాగాలలో ప్రతి రోజు ప్రగతి సాధిస్తూనే ఉన్నారు. ఒక మిత్రులు నజీర్ బాలాయే గారు పట్టణ మున్సిపల్ కార్యలయములో ఒక ప్రముఖమైన బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. కాని అహ్మదియ్యత్‌ను స్వీకరించిన పిదప వారికి విశ్రాంతి దొరకని విధముగా బాధ్యతలు ఉన్నా కూడ జమాఅత్ కార్యక్రమాలలో పాల్గొనేవారు. ప్రచార, శిక్షణ కార్యక్రమమాలలో క్రమం తప్పకుండా పాల్గొనేవారు. ప్రక్క దేశంలో కూడ వఖ్ఫే ఆర్జి కోసం వెళ్ళుటకు సిద్ధముగా ఉండేవారు. వీరి వలన అనేకులతో సంప్రదింపులు కొనసాగుతుండేవి. ఒకసారి ఒక ప్రచార కార్యక్రమమును నిర్వహించాము. ఆ సమయంలో వీరు చాలా అనారోగ్యముతో ఉన్నా కూడ ఆ కార్యక్రమములో పాల్గొన్నారు. కార్యక్రమములోనే అస్వస్థత అధికమవడంతో వారు నేరుగా ఇంటికి వెళ్ళారు. వారి భార్య నర్సుగా సేవలందించేవారు కావున వారితో సెలాయిన్ ఎక్కించుకొని కొంచం స్వస్థత కలుగానే పట్టుదలతో మరల కార్యక్రమములో పాల్గొనిరి. ఆ విధముగా వారు రాత్రి వేళ వరకు కార్యక్రమములోనే ఉండిరి. ఇది ఆ నూతన అహ్మదీయులలో గల ప్రచార కార్యక్రమమునకు గల ఉత్సాహం, ఉద్రిక్తత.

కాంగో బ్రేజిల్‌కు చెందిన మన ముఅల్లిమ్ ఇబ్రాహీం గారు ఈ విధముగా వ్రాసిరి: ఒక గ్రామానికి చెందిన గ్రామపెద్ద, తన అల్లుడు తనతో సరిగా ప్రవర్తించడం లేదని, ప్రతి రోజు సాయంత్రం మధ్యం సేవించి, చెడు పదాలతో దూషించేవాడని, కాని అతడు ఇస్లాం అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తరువాత మధ్యం సేవించడం మానివేశాడని, పైగా దూషించడం వదిలి వేశాడని, అతని ఈ మార్పు నిజానికి నన్ను ఆశ్చర్యపరుస్తుందని తెల్పినాడు. అతనిలోని ఈ మార్పును అల్లాహ్ తాలాయే కల్పించినాడు.

మరల బుర్కీన పాసు కు చెందిన నూతన అహ్మదీ మిత్రులు సోరి హమీద్ గారు ఇట్లు తెల్పిరి: నేను అహ్మదియేతరుడిగా ఉన్న సమయంలో అనేక సమస్యలతో సతమత మయ్యేవాడిని. నాకు సంతానం కలుగేది కాని, మరణించేవారు. ఫకీరుల వద్దకు, పీరుల వద్దకు వెళ్ళినచో కొందరు మేకలను తీసుకొచ్చి సమాధుల వద్ద వదించమని, మరి కొందరు కోళ్ళను తీసుక వచ్చి విగ్రహాల వద్ద కోయమని ఫలితముగా నీ కష్టాలు, సమస్యలు దూరమవుతాయని సలహాలు ఇచ్చేవారు. కాని అహ్మదియ్య సందేశమును విన్న తరువాత నాకు ఎంతో సంతృప్తి కలుగెను. అందుకే నేను ఈ జమాఅత్‌లో చేరినాను. మౌల్వీలకు, విగ్రహాల ముందు మొక్కుబడులుగా చెల్లించే రూపాయలను నేను చందాలుగా చెల్లించడం ప్రారంభించాను. కొన్ని రోజులలోనే నా కష్టాలన్నియు, సమస్యలన్నియు దూరమైనాయి. అంతేగాకా అల్లాహ్ తాలాకు నాకు సజీవంగా ఉండే సంతానాన్ని ప్రసాధించినాడు. కొన్ని రోజుల తరువాత ఆ మౌల్వీలు తన వద్దకు నేను వెళ్ళకపోవడంను గమనించి నేనే అహ్మదీయునిగా మారినానని తెలుసుకొని నీ తాత ముత్తాతలు ఆచరించిన ధర్మమును ఎందుకు వీడినావని ప్రశ్నించిరి?.అందుకు సమాధానముగా అల్లాహ్ తాలా నాకు సజీవముగా ఉండే సంతానాన్ని ప్రసాధించాడు, నేను చందా చెల్లించినచో అల్లాహ్ తాలా నాకు రెట్టింపుగా తిరిగి ఇచ్చివేస్తున్నాడు, ఇవన్ని జమాఅత్ అహ్మదియ్యా శుభముల వలన సాధ్యమైనవి. మా ఇంటి పరిస్థితులు కూడ చక్కబడినవి. నేను ప్రారంభించిన కార్యము సత్ఫలములను ఇస్తున్నవి. ఈ విధముగా నేను చాలా సంతోషముగా ఉన్నాను. అల్లాహ్ తాలాయే నన్ను ఈ మార్గములో నడిపించినాడు, గతంలో నా తాత ముత్తాతలు అనుసరించిన మార్గము మార్గభ్రష్టత్వం గలదని తెల్పినాను.

మరల రేడియో కార్యక్రమాల ద్వారా కూడ బైఅత్‌లు కొనసాగుతాయి. బెనీన్ నుండి ముబల్లిఘ్ గారిట్లు వ్రాసిరి. మా ప్రాంతములోని ఒక గ్రామానికి చెందిన ఒక క్రైస్తవ మిత్రులు సూయే జాఫ్రన్ గారు ఒక రోజు రేడియో ప్రసరాలు కొనసాగుచుండగా హజ్రత్ యేసు గారి రెండవ రాకను గూర్చి ప్రశ్నిస్తూ తమ గ్రామానికి రావాలని ఆహ్వానించిరి. ఆ తరువాత వారిని కలుసుకున్నప్పుడు వారు అడిగిన ప్రశ్నలకు వివేకవంతమైనవి, బైబిల్ ఆధారముగా ఉన్న సమాధానాలను ఇచ్చాము. అల్లాహ్ తాలా అనుగ్రహము వలన వారి హృదయం తెరుచుకున్నది. ఫలితముగా వారు జమాఅత్ అహ్మదియ్య అభిమతం సరైనదని, హజ్రత్ యేసు కేవలం ఒక అవతారపురుషుడని, వారి రెండవ రాకడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఆగమనంతో పూర్తి అయినదని అంగీకరించిరి. ఈ విషయం వారికి అర్థం కావడం వలన వారు బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. మరల వారు సంభాషణలు కొనసాగిస్తూ నేను చాలా కాలముగా మీ కార్యక్రమాలను ఎంతో శ్రద్ధతో, ఆసక్తితో వింటున్నానని, ప్రత్యేకించి సోమవారం, శుక్రవారం నాడు ప్రసామయ్యే కార్యక్రమాలను వినడానికి తమ కార్యలయం నుండి ఇంటికి వచ్చేవాడినని తెల్పిరి.

అల్లాహ్ తాలా ముందుగానే తెల్పినట్లుగా ప్రయత్నించినచో అల్లాహ్ తాలాయే తప్పక మార్గదర్శకం చేయును.

బోలియోయా ముబల్లిఘ్ ఘాలిబ్ గారిట్లు వ్రాసిరి. యహూవా వర్గమునకు చెందిన ఒక పాద్రి విలియమ్ షాహీన్ గారు లిబనాన్ వాస్తవ్యులు. జన్మత: క్రైస్తవులు. గత మూడు సం॥ల నుండి బోలియోయాలో నివాసమంటున్నారు. క్రైస్తవులలోని ఈ వర్గము గురించి అవగాహన కొరకు వారితో భేటి అయినాను. వారు తమ వర్గము గురించి చెప్పే బదులు నాతో ఇస్లాం అహ్మదియ్యత్ గురించి ప్రశ్నోత్తరాలు ప్రారంభించిరి. ఈ భేటిలో జమాఅత్ విశ్వాసములు తెలిపినాను. హజ్రత్ ఈసా గురించి వివరంగా మాట్లాడుకున్నాము. జుమాలో రావలెనని నేను వారిని ఆహ్వానించితిని. తద్వారా జుమా కొరకు వార క్రమం తప్పకుండా రావడం మొదలు పెట్టిరి. ప్రతి సారి జుమా తరువాత వివరంగా చర్చించేవారము. తాను జమాఅత్‌లో చేరినచో తల్లిదండ్రులు, చర్చి బాధ్యులు తీవ్రంగా ప్రతిఘటింతురు, క్రొత్త ఉద్యోగము కూడ అన్వేషించవలసి వచ్చునని విలియమ్ గారు భయపడేవారు. మరో వైపు సత్యాన్వేషణకు వారు ప్రాధాన్యతనిచ్చేవారు. వారు అరబ్బి నేర్చుకునేవారు. జమాఅత్ వెబ్‌సైట్ నుండి అరబ్బి పుస్తకములు చదవడం మొదలు పెట్టిరి. చాలా కాలము నుండి నేను సత్యాన్వేషలో యుంటిని. ఇప్పుడు నాకు సత్యము లభించినదని వారనిరి. వ్యతిరేకత, ఉద్యోగమును లెక్క చేయకుండా అల్లాహ్ తఆలా దయానుగ్రహముతో ఒక రోజు జుమా తరువాత బైఅత్ చేసి జమాఅత్‌లో చేరిరి.

ఇతరులు బైఅత్ చేసినను, చేయకున్నను జమాఅత్ సందేశము వారిపై తప్పక ప్రభావం చూపును. ఈ విషయంను గూర్చి కామ్రాన్ ముభష్శిర్ గారు ఆస్ట్రేలియా నుంయి విధముగా వ్రాసిరి: మేము ఇంటింటి ప్రచార కార్యక్రమమును చేపట్టాలని నిశ్చయించుకొంటిమి. ఈ క్రమంలోనే మేము ఒకరి ఇంటి తలపు తట్టినప్పుడు ఆ ఇంటి యజమాని ఆవేశంతో బయటకు వచ్చెను. అతని ఆవేశం చూసినచో మాపై దాడి చేయునట్లుగా తలపించెను. మరల మురబ్బి గారు ఇలా వ్రాసిరి: బయటకు వచ్చిన ఆ ఇంటి యజమాని ఆవేశంతో మీ ముస్లింలు మా దేశంలో అడుగుపెట్టిన రోజు నుండి మా దేశంలో శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడింది. మీరు మా దేశం నుండి వెళ్ళిపోండి, మీరు మా సంస్కృతిలో కలసిపోలేరు. కలువకూడదు. అతని మాటలు పూర్తిగానే నేను అతనితో ఇలా సంభాషించాను, మీరు తెల్పినది వాస్తవము. కొందరు తీవ్ర వాద భావాలు గలవారు ఇస్లాంను ప్రపంచముకు చెడుగా పరిచయం చేస్తున్నారు. కాని మా నినాదం మాత్రం " అందరిని ప్రేమించు- ఎవ్వరిని ద్వేషించకు" . అంతేగాకా అహ్మదియ్య ముస్లింలు ఏ దేశంనకు వెళ్ళినను వారు అక్కడి సంస్కృతికి అనుగుణముగా నడుచుకుంటారు. మా పిల్లలు కూడ క్రీడలలో ఉన్నారు, ఫుట్ బాల్ క్లబ్ సభ్యులు కూడ. నేను

ఒక్కడికి క్రొత్తగా వచ్చాను. గ్రంధాలయపు సభ్యత్వం కూడ పొందాను. ఈ విధముగా వారుతో చాలా సమయం వరకు సంభాషణలు జరిగాయి. మాపై ఆవేశంతో బయటకు వచ్చిన ఆ వ్యక్తి, మాపై దాడి చేయుటకు సిద్ధముగా ఉన్నట్లు తలపించిన ఆ వ్యక్తి ఈ సంభాసణల తరువాత ఎంతగానో సంతోషంను వ్యక్తపర్చారు. ఆపై మీతో పాటు ఒక ఫోటో తీసుకోవాలను కుంటున్నాని చెప్పి ఫోటో కూడ తీసుకున్నారు, ఆ తరువాత వారిని మన మిషన్ హౌజ్‌కు ఆహ్వానించగా ఎంతో ఆనందంతో ఆ ఆహ్వానాన్ని స్వీకరించెను. మరల వారిట్లు వ్రాసిరి. అల్లాహ్ తాలా స్వయముగా తన అనుగ్రహముతో ప్రజల హృదయాలను జమాఅత్ సందేశమును ఆలకించుటకు తెరస్తున్నాడు.

ఇక్కడి జాతీయత కోసం ప్రయత్నించు వారు ప్రచార కార్యక్రమాలలో పాల్గొనాలని నేను గత జుమా ప్రసంగములో తెల్పినాను. జర్మనికు చెందిన ఒక అహ్మదీయుడు జర్మని జాతీయత కోసం ప్రయత్నిస్తూ దరఖాస్తు చేసుకొనెను. వారు తమ సంఘటనను తెల్పుచు ఈ విధముగా వ్రాసిరి: ఒక న్యాయమూర్తి వద్ద నా వ్యాజ్యము చివరి దశ పరిశీలనకు వచ్చినది. నేను న్యాయమూర్తి ముందు నిలబడగా, న్యాయమూర్తి నన్ను నీవు మీ జమాఅత్‌కు చెందిన కరపత్రాలను పంచిపెట్టావా? అని ప్రశ్నించెను. అందుకు నేను అవును అని సమాధానం ఇచ్చాను. ఆ తరువాత ఆ న్యాయమూర్తి ఏ ఏ ప్రాంతాలలో పంచిపెట్టావు? అని మరల ప్రశ్నించిరి. అందుకు నేను కొన్ని ప్రాంతాల పేర్లు చెప్పాను. అందకు న్యాయమూర్తి గారు నీవు చెప్పినది సత్యం. నేను నీ నుండి ఫలాన ప్రాంతములో కర పత్రములు తీసుకున్నాను. కావున నీ అప్పీలును స్వీకరించడం జరుగుతుంది. నీకు జాతీయత హక్కు కల్పించడం జరుగుతుంది. నీవు నిశ్చింతగా వెళ్ళవచ్చునని తీర్పునిచ్చిరి. ఈ విధముగా అతడు చేసిన ప్రచారం అతని హక్కులో తీర్మాణింప జేయుటకు దోహద పడింది.

మరల ఆస్ట్రేలియా నుండి కామ్రాన్ గారు ఈ విధముగా వ్రాసిరి: 22ఖుద్దాములు అహ్మదియ్య సభ్యులలో కొందరు ప్రతి పనిలో భిడయపడేవారు. ప్రత్యేకించి కొన్ని పనులు చేపట్టినప్పుడు ఇక్కడి వారు మా గురించి ఏ విధముగా ఆలోచించెదరని చాలా సిగ్గుపడే వారు." కాని ఇంగ్లాండ్‌లో మాత్రం అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అనేకులకు జమాఅత్‌ను గూర్చి పరిచయం చేయడమైనది. ఫలితముగా ఇక్కడి వారిని ప్రజలు ఎంతగా గుర్తుపడతారనగా, ఇక్కడి ఖుద్దాముల్ అమ్మదియ్య యువకులలో భిడియం పూర్తిగా దూరమైనది. కాని కొన్ని ప్రాంతాల యువకులలో కొంత వరకు బిడియం గలదు. " మరల కామ్రాన్ గారు ఇట్లు వ్రాసిరి: " ఖుద్దాముల్ అహ్మదియ్య ఆధ్వార్యంలో ఒక ప్రచార కార్యక్రమమును నిర్వహించాము. ఆ కార్యక్రమములో భాగంగా యువకులు జమాఅత్ గుర్తింపు గల టీషర్టు వేసుకొని జమాఅత్ సందేశంను ఇతరులకు అందించాలని యువకులకు తెల్పినాము. వారిలో ఒక యువకుడు నా వద్దకు వచ్చి జమాఅత్ అహ్మదియ్య అని వ్రాసి ఉన్న టీ షర్టు దరించుటకు నాకు భయం వేస్తున్నది అని తన ఆవేధనను విన్నవించుకొనెను. అందుకు ఈ టీ షర్టు దరించినప్పుడే ప్రజలు మనలను గుర్తుపట్టి మన వద్దకు వస్తారని నేను అతనికి చాలా వరకు నచ్చ జెప్పాను. ఫలితముగా అతడు అల్లాహ్ తాలా కృప వలన టీ షర్టు దరించి యువకుల బృంధంతో ప్రచారానికి బయలు దేరెను. వారు కొంత దూరం వెళ్ళిన తరువాత చాలా మంది వారి ఫోటోలు తీసుకోవడం ప్రారంభించారు. వారితో ఇంటర్వ్యూ కూడ తీసుకున్నారు. ఈ విధముగా ప్రచారానికి చెందిన అనేక మార్గాలు తెరుచుకున్నాయి. ఆ తరువాత ఆ యువకుడు తన మిత్రులతో నేను ముందుగా జమాఅత్ పేరు, గుర్తింపు గల దుస్తువులను ధరించుటకు చాలా భయపడేవాడిని, కాని అన్ని శుభములు కేవలం జమాఅత్ వలనే సాధ్యమని నేను తరువాత తెలుసుకున్నాను అని చెప్పడం జరిగింది. ఈ విధముగా అల్లాహ్ తాలా ఈ ప్రచార కార్యక్రమము ద్వారా నవ యువకులకు శిక్షణ కూడ ఇచ్చాడు.

అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు సువార్త వాణి ద్వారా ఈ విధముగా తెలుపెను. **ఫ ఆనా అన్ తు ఆనా వ తు అరఫ బయిన న్నాసి.** వారు (అ) ఈ సువార్త వాణిని గూర్చి వివరిస్తూ ఈ విధముగా తెల్పిరి: నీకు సహాయం అందించూ ఒక సమయం తప్పక వచ్చును. నిన్ను ప్రజలు గుర్తించెదరు. ఇది **వ తు అరఫ బయిన న్నాసి.** భావం. అల్లాహ్ తాలా ఈ విషయాన్ని 1883 వ సంవత్సరములో మొదటి సారిగా సువార్త వాణి ద్వారా తెలిపెను. ఆ తరువాత కూడ మరల రెండు సార్లు ఈ సువార్త వాణి అందినది. కాని అప్పటికి వారి (అ) ని ఎవరు గుర్తుపట్టేవారు కాదు. ఈ విషయంను గూర్చి వారు (అ) ఇట్లు ప్రశ్నించిరి. ఇది మానవుని కార్యమేనా? అస్సలు కాదు. ఇది కేవలం అల్లాహ్ తాలా కార్యము. అతడే సర్వమును ఎరుగును. అతడే రహస్యములను బహిర్గత పర్చును. ఈ విధముగా ప్రతి రోజు ప్రపంచములో వారి (అ) పరిచయం పెరుగుతుంది. ప్రజలు వారి బైఅత్ పరంపరలో చేరుతున్నారు.

మరల వారు (అ) ఈ విధముగా తెల్పిరి. అల్లాహ్ తాలా ఈ విధముగా నాకు సందేశమును అందించెను. ప్రపంచములో నీవు ప్రసిద్ధి చెందు ఒక యుగం తప్పక వచ్చును.

(మల్ఫూజాత్ సంపుటి 9, పుట 162-163)

నేడు కూడ ఈ విధముగానే కొనసాగుతుంది. ఈ విషయంను నేను మనము వీక్షిస్తూనే ఉన్నాము. అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో హజ్రత్ మసీహ్ మౌవూద్ నామమును, వారు స్థాపించిన జమాఅత్ నామమును, వారి ద్వారా ఇస్లాం వైభవమును ప్రపంచములో చాటి చెప్పుచున్నాడు. ఒక మారు మూల గ్రామము నుండి వెలువడిన సందేశం నేడు ప్రపంచ నలుమూలకు చేరుకోవడం జరిగింది. ప్రస్తుతం 210 దేశాలలో వ్యాపించింది.

దేశాల విషయంలో కూడ ఒక్క విషయంను తెలుప దలుచుకున్నాను. జమాఅత్ అహ్మదియ్య ఇన్ని దేశాలలో వ్యాపించిందని చాలా గొప్పగా చెప్పుకొంటుంది. వాస్తవానికి ప్రపంచంలో గల దేశాల సంఖ్య ఇంతగా లేవు కదా అని ఆశ్చర్యపోతుంటారు. ఎందుకనగా ఐక్యరాజ్య సమితిలో కేవలం 190 దేశాలు లేదా 195 దేశాల గుర్తింపు మాత్రమే గలదు. ఇది కూడ వాస్తవమే. ఐక్యరాజ్య సమితో కేవలం 190 దేశాలు మాత్రమే సభ్యత్వం నమోదు చేసుకున్నాయి. కాని ప్రపంచములో 220 దేశాలు ఉన్నాయి. ఈ విషయాన్ని గతంలో బి.బి.సి కూడ ప్రచారం చేసింది. అనగా ఒక క్రీడా విషయంలో వారు ప్రసారం చేసే కార్యక్రమాలను ప్రపంచపు 220 దేశాలు వీక్షిస్తాయని ప్రకటించింది.

కావున ఐక్యరాజ్య సమితో కేవలం కొన్ని దేశాలు ఉండగా జమాఅత్ అమ్మదియ్య మాత్రం తమ వైపు నుండి మరి కొన్ని దేశాలను ప్రకటిస్తుందని సాధరణముగా కొందరు భావించ వచ్చును. కావున నవ యువకులు ఇలాంటి ఆలోచనలను తమ మెదడులో నుండి తొలగించుకోగలరు.

అహ్మదియ్యత్‌ను స్వీకరించు విశ్వాసభరిత అనేక సంఘటనలు హుజూరె అన్వర్ తెలిపిరి. చివరలో ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మైవూద్ అలైహిస్సలాం ద్వారా అల్లావ్ తఆలా పంపించిన సందేశమును ప్రపంచమంతటా వ్యాపింపజేయాలని మనకు తెలుపబడెను. కనుక దానిని అందించుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

★ ★ ★

## 123వ జల్సా సాలాన ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 123వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **29, 30, 31 డిసెంబర్ 2017 ( శుక్ర, శని, ఆది వారాలు)** తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్ధనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము పుడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్ధనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

**( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)**

( 12 వ పేజి తరువాత చదువుము)

సందేశహరునిగా ప్రకటించుకునే ఒక వ్యక్తి చుట్టు గుమికూడిరి. అతడు నేడే మక్కా నుండి వచ్చెను. ఆ వ్యక్తి ద్వారా ఈ వాక్యములను విని నాకు ఆనందముతో వెర్రెక్కిపోయినది. ఉత్సాహము వలన నాకు వణుకుడు పుట్టెను. నేనేమి చేయాలో, నా హృదయ పరిస్థితిని ఎవరికి చెప్పుకోవాలో నాకర్థం కాలేదు. తొందరగా క్రిందికి దిగి నీవు ఇప్పుడేమన్నావో మరల చెప్పమని అన్నాను. నా వ్యాకులత, ఉత్సాహమును చూసి నా యజమాని నా చెంపపై కొట్టి, వెళ్లు నీ పని నువ్వు చేసుకో ఈ విషయములతో నీకేమి అవసరమని అనెను.

గౌ॥ పాఠకులారా! తమ జీవితమును దేనికి అంకితము చేసిరో, దేని కొరకు గ్రామ గ్రామమును తిరిగిరో ఆ క్షణము సమీపించెను. వారొక రోజు తినే వస్తువులు తీసుకొని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇట్లనిరి. మీరు దైవ పుత్రులు, మీ వెంట కొందరు పేద అనుచరులున్నారు. ఈ దానము తీసుకొని వచ్చినాను. దీనిని మీరు స్వీకరించినచో నాకు ఆనందము కలుగును. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఆహారము అనుచరులకిచ్చి తినగలరని అనిరి. కాని తాము స్వయముగా ఏమి తినలేదు. మొదటి లక్షణము చేసి హజ్రత్ సల్మాన్ ఫార్సి (రజి) ఆనందము తట్టుకోలేక పోయిరి. ఒక రకంగా ప్రాణము కోల్పోవుచున్న వ్యక్తికి ప్రాణమిచ్చు చుక్కలు లభించెను. కాని ఇంకా రెండవ, మూడవ లక్షణము పూర్తి కావలసి యుండెను. మరొక రోజు కొన్ని ఖర్జూరముల గంపలు తీసుకొని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆస్థానమునకు వచ్చి, ఇట్లనిరి. హుజూర్ ఈ కానుకను తీసుకొచ్చినాను. స్వీకరించి ఈ బానిసను సంతోష పరచగలరని అనిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కానుకను స్వీకరించి, తాము కూడ తిని, అనుచరులకు కూడ తినిపించిరి. తుది లక్షణమును గుర్తు పట్టే విషయము ఇట్లు పూర్తి అయ్యెను. ఒక అనుచరుడు హజ్రత్ కుల్సూమ్ బిన్ అల్‌హదమ్ అన్సారి మృతి చెందిరి. జన్నతుల్ బఖీలో వారిని ఖననం చేయుచున్నప్పుడు హజ్రత్ సల్మాన్ ఫార్సి(రజి) రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర శరీరములో గల మూడవ లక్షణపు అన్వేషణలో యుండిరి. అకస్మాత్తుగా రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం దుప్పటి తొలగిపోయెను. రెండు భుజముల మధ్య ప్రవక్తృత్వ చిహ్నము కనిపించెను. దీనిని చూసి అత్యానందముతో హజ్రత్ సల్మాన్ ఫార్సి (రజి) విశ్వాస ఉత్సాహము వలన కన్నీరు పెట్టుకొనిరి. వారు (రజి) రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆస్థానములో హాజరై తీవ్రముగా రోధించుచు పవిత్ర చేతులు ముద్దాడడం మొదలు పెట్టిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో వారి రోదనకు కారణము అడిగిరి. నేనింతకు ముందు మీకు వినిపించిన ఆ దుఃఖభరిత, బాధాకర కథనము వినిపించిరి.

గౌ॥ పాఠకులారా! వారు ముస్లిం అయిన తర్వాత యూదుడైన వారి యజమాని తీవ్ర వ్యతిరేకిగా మారెను. అందుకే వారు బదర్ యుద్ధము, ఉహద్ యుద్ధములో పాల్గొనలేక పోయిరి. తుదకు నీవు నీ యజమానితో పరిహారము ఒప్పుకొని స్వాతంత్ర్యము పొందమని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిరి. అనంతరం చాలా వాదోపవాదాల తర్వాత మూడు వందల ఖర్జూర వృక్షముల తోట నాటి, 40 (ఓఖియా) గ్రాముల బంగారు నాణేలు ఇచ్చినచో స్వాతంత్ర్యము ప్రసాదింతునని ఒప్పందము కుదిరెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశముతో అనుచరులు మూడు వందల రంధ్రములు త్రవ్వగా జగత్ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఖర్జూర వృక్షములు నాటిరి. ఇటులనే 40 (ఓఖియా) గ్రాముల బంగారు నాణేలు చెల్లించిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర హస్తముతో నాటబడిన ఒక్క మొక్క కూడ వృధా కాలేదని హజ్రత్ సల్మాన్ ఫార్సి రజియల్లాహు అన్‌హు తెలిపిరి. స్వాతంత్ర్యము తర్వాత వారిని సోదరభావములో భాగంగా హజ్రత్ అబూదర్దాకు ధార్మిక సోదరునిగా నియమించబడిరి. వారు 'అస్‌హాబుస్సుఫ్ఫ'లో కూడ చేరినందున తన ప్రియుని సహవాసము, సమీపములో నివసించే అనుగ్రహము పొందిరి. ఈ విధముగా ధార్మిక విద్యావగాహన పొందిరి. 5 హిజ్రి సంIIలో అరబ్ జాతులన్ని కలిసి ప్రవక్త నగరము మదీనాపై దండెత్తినప్పుడు హజ్రత్ సల్మాన్ ఫార్సి రజియల్లాహు అన్‌హు సలహాను రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం స్వీకరించుచు మదీనా మునవ్వరహ్‌కు ఒక వైపు చాలా వెడల్పు కందకము త్రవ్వించిరి. అవిశ్వాసుల శక్తివంతమైన సైన్యము మదీనా చేరుకున్నప్పుడు ఈ కంకదమును చూసి ఆశ్చర్యానికి లోనై ఇంత పెద్ద కందకమును దాటి పోవుట అసాధ్యమని భావించిరి. ఎందుకనగా రక్షణాత్మక ఈ పద్ధతి గురించి అరబ్బులకు ఏమాత్రము తెలియకుండెను. అనంతరం దైవాజ్ఞతో ఒక రాత్రి తీవ్ర గాలి, వర్షము రావడంతో మట్టి, ఇసుక, కంకర అవిశ్వాసుల సైన్యమును చెల్లాచెదురు చేసెను. తద్వారా అందరు అక్కడి నుండి వీపు చూపుచు పారిపోయిరి.

కందక యుద్ధము సమయమున హజ్రత్ సల్మాన్ ఫార్సి రజియల్లాహు అన్‌హును రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం سَلْمَانُ مِنَّا اَهْلَ الْبَيْتِ (అల్ ముస్తద్‌రక్ లిల్‌హాకిమ్) అని తమ కుటుంబములో చేర్చినట్లు ప్రకటించిరి. ఈ విధముగా విశ్వాసులకు ఇట్లు సందేశమిచ్చిరి.

اُس کی آل وہی جو اُس کے نقشِ قدم پر جائے     صرف ذات کی ہم نے آلِ سادات نہیں دیکھی

అనగా వారిని అనుసరించిన వారే వారి కుటుంబ సభ్యులు. జాతి పరంగా మాత్రమే నున్న కుటుంబ సభ్యులను మేము చూడలేదు.

గౌ॥ పాఠకులారా! హజ్రత్ సల్మాన్ ఫార్సి (రజి) రాత్రి వేళలో జాగారము చేసి ఆరాధన చేసేవారు. ప్రవక్త సమీపము వారికి ఎంతగా లభించెననగా రాత్రి పొద్దు పోయేదాక ప్రవక్త సల్లం పవిత్ర సేవలో యుండేవారు. తక్కువలోనే పూట గడిపేవారు. ధర్మము కొరకు కష్టములను భరించేవారు. పరిహారము లేకుండానే కష్టమును సహించేవారు. పరలోకము కొరకు నిధి కూడబెట్టుకునేవారు. అనంత వివేకవంతులు, విద్యావంతులై యుండిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తర్వాత హజ్రత్ ఉమర్ (రజి) ఖిలాఫత్‌లో ఈరాఖ్ వెళ్లిపోయిరి. అన్నిటికంటే ముందు బువైబ్ యుద్ధములో పాల్గొనిరి. ఆ తర్వాత 14 హిజ్రిలో ఖాద్సియహ్ యుద్ధములో పాల్గొనిరి. ఆ తర్వాత 16 హిజ్రిలో ముస్లిముల వెంట ఈరాన్ ప్రభుత్వమును తలక్రిందులు చేయుచు మదాయిన్‌ను జయించిరి. గవర్నర్ అయినను బస్తాలు, సంచులు కుట్టుకొని పూటగడిపేవారు. కొంత కాలము తర్వాత ఇక్కడ బనీకన్‌ద కుటుంబములోని బఖీరా నామము గల ఒక పుణ్యస్త్రీని వివాహమాడిరి. వారితో ముగ్గురు కుమార్తెలు జన్మించిరి. హజ్రత్ సల్మాన్ ఫార్సి (రజి) హిజ్రి 35 సంIIలో మదాయిన్‌లో మృతి చెందిరి. హజ్రత్ సాద్ బిన్ అబి వఖ్ఖాస్ అంత్య క్రియ ప్రార్థన చేయించిరి. మదాయిన్‌లోనే వారిని సమాధి చేయనైనది. నేడు కూడ వారి సమాధి యున్న ప్రాంతము సల్మాన్ పాక్ నామముతో గుర్తించబడుతుంది.

నిస్సందేహముగా వారి ఉనికి అల్లాహ్, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమకు నిల్వెత్తు నిదర్శనముగా యుండెను. ఇది అల్లాహ్ నిజమైన అనురాగము, ప్రేమ, అతనితో కలిసే ఉత్సాహమై యుండెను. ఇది వారిని ముళ్లలతో కూడిన ప్రాంతము, ఎడారిని సందర్శించేటట్లు చేసినది. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

అనగా ప్రమాదకర వనములు ప్రేమతో దాటబడును. నీటి ఖడ్గము ముందు కూడ తల వంచే టట్లు చేయును ప్రేమ.

(రాబోవు సంచికలో చదువుము)

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday, 09 Nov 2017 Issue No. 45

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com

ANNUAL SUBSCRIPTION:Rs.300/- (Per Issue: 6/- ) (WEIGHT: 20-50, grms / issue)

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల జీవిత చరిత్ర

## ఉపన్యాసము : వార్షిక బహిరంగ సభ ఖాదియాన్

**ఉపన్యాసకులు:** అస్ఫన్ద్ యార్ మునీబ్

وَالسَّابِقُونَ الْأَوَّلُونَ مِنَ الْمُهَاجِرِينَ وَالْأَنصَارِ وَالَّذِينَ اتَّبَعُوهُم بِإِحْسَانٍ رَّضِيَ اللَّهُ عَنْهُمْ وَرَضُوا عَنْهُ وَأَعَدَّ لَهُمْ جَنَّاتٍ تَجْرِي تَحْتَهَا الْأَنْهَارُ خَالِدِينَ فِيهَا أَبَدًا ذَٰلِكَ الْفَوْزُ الْعَظِيمُ

(అత్తౌబహ్: 100) అనగా ముహాజిర్, అన్సార్లలో ముందంజ వేయు మొదటి వారు సత్కర్మలు చేయుచు వారిని అనుసరించువారితో అల్లాహ్ రాజీ పడెను. వారు అతనితో రాజీ పడిరి. వారి కొరకు అతడు పంట కాలువలు ప్రవహించు స్వర్గములను సిద్ధపరచి యున్నాడు. వారందరు శాశ్వతముగా నుందురు. చాలా గొప్ప విజయమిది.

ثُلَّةٌ مِّنَ الْأَوَّلِينَ وَثُلَّةٌ مِّنَ الْآخِرِينَ.

(అల్ వాఖిఅ: 40,41) పూర్వమున్న వారిలో నుండి ఒక పెద్ద పక్షము గలదు. తరువాతి వారిలోని కూడ ఒక పెద్ద పక్షము గలదు.

ఈ పవిత్ర అనుచరుల గురించే రసూలె పాక్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. اَللّٰہَ اللّٰہَ فِیْ اَصْحَابِیْ అనగా నా అనుచరులు అల్లాహ్‌లో లీనమైరి. వారిలో అల్లాహ్‌యే యున్నాడు.

నేటి నా ఉపన్యాసము ఈ ప్రకాశవంతమైన నక్షత్రములలోని హజ్రత్ సల్మాన్ ఫార్సీ రజియల్లాహు అన్హు, హజ్రత్ భాయి అబ్దుర్రహ్మాన్ ఖాదియాని రజియల్లాహు అన్హు జీవిత సంఘటనల గురించే గలదు.

హజ్రత్ సల్మాన్ ఫార్సి రజియల్లాహు అన్హు ఈరాన్‌లోని అస్ఫహాన్‌కు చెందినవారు. వారొక అగ్నిపూజారుల కుటుంబములో జన్మించిరి. తల్లిదండ్రులు వారి పేరు మాబ అని పెట్టిరి. ప్రపంచ అనవసర, వ్యర్థ విషయముల నుండి దూరముంచుటకు వారొక పద్ధతిని అవలంభించిరి. అనగా గృహము నుండి బయటికి వెళ్లే అనుమతి ఇవ్వలేదు. కాని దైవానుగ్రహము వారిని సత్పథముపై నడుపుటకు వేగముగా వారి వద్దకు వచ్చినప్పుడు ఒక రోజు వారు బయటికి రాగా ఒక ప్రార్థనాలయములో కొందరు క్రైస్తవులు ప్రార్థన చేయుచుండిరి. ఈ దృశ్యము వారి సత్యస్వభావముకు ఎంతో ఆనందకరముగా కనిపించెను. అగ్ని పూజారులలో అగ్ని పూజకంటే ఈ దృశ్యము చాలా సత్యసమీపముగా కనిపించినది. ఇంటికి వచ్చి దీనిని ప్రస్తావించగా ఇది తల్లిదండ్రుల కొరకు ప్రళయ దినము కంటే తక్కువ కాకుండెను. ఎందుకనగా వారి కాలేయము అగ్ని పూజను వదిలి మరో ధర్మమును స్వీకరించుచుండెను. వారిని గృహన్బింధించి తమ ఆలోచనకు అనుగుణంగా చేసుకోవలెనని ప్రయత్నించిరి. కాని సత్యమును చూసిన వారిని గొలుసులతో ఎట్లు బంధించగలరు. అవును! శరీరము బంధించబడవచ్చును, కాని ఆత్మ బంధించబడలేదు. దైవ ప్రేమను పొందుటకు వ్యాకులత చెంది ప్రతి బంధుత్వమును వీడుటకు వారు సిద్ధమైరి. గొలుసులతో బంధించబడి యుండగానే ఒక రోజు సాయంత్రము కొందరు సీరియా వ్యాపారస్తులు తిరిగి పోవుచున్నారని క్రైస్తవుల ద్వారా సమాచారము అందెను. ఈ సమాచారము విని రాత్రి తమ గొలుసులన్నిటిని తెంపుకొని రహస్యముగా ఈ బృందముతో కలిసిపోయిరి. చాలా రోజుల తర్వాత సీరియా చేరుకొని అక్కడి ఉస్కుఫె ఆజమ్ వద్ద యుండసాగిరి. బాహ్యములో సత్యవంతునిగా కనిపించే ఈ వ్యక్తి ఇహలోక ప్రేమికుడని వారికి తెలిసినది. కాని అతడు చనిపోయిన తర్వాత ఎన్నికైన పాద్రి చాలా పుణ్యుడు, నిస్వార్థుడైయుండెను. అనంతరం వారు ఆ పాద్రితో వుండసాగిరి. అతని అంతిమ సమయము రాగానే మీరు నన్ను వదిలిపోవుచున్నారు. మీ తర్వాత నేనెవరి సేవ చేయవలెనో చెప్పగలరని అతన్ని అడిగిరి. అతడిది విని మౌసల్ పొమ్మని చెప్పెను. అమూరియా చివరి ఘడియ రాగానే మరో సత్పురుషుని గురించి వారడిగిరి. వారిట్లు సమాధానము చెప్పిరి. ఇప్పుడీ ధర్మమును సరిగ్గా అనుసరించే వాడెవడు లేడు. కాని అరబ్ పుణ్య భూమిలో అవతరించే సందేశహరుని సమయము సమీపించినది. అతడు ప్రవక్తుత్వ ప్రకటన తర్వాత అధికముగా ఖర్జూర వృక్షములు గల ప్రాంతము వైపు ప్రస్థానము చేయును. అతనికి మూడు చిహ్నాములుండును. **ఒకటి:** అతడు దానము తీసుకోడు. **రెండవది:** అతడు కానుకను స్వీకరించును. **మూడదవి:** అతని భుజముల మధ్య ముద్ర వలె ఒక చిహ్నాముండును. ఇది వారి జీవితములో ఒక విప్లవాత్మకమైన క్షణమై యుండెను. ఎందుకనగా వారికప్పుడు తమ నిజమైన లక్ష్యము కనిపించడం మొదలయ్యెను. కనుక మహా గొప్ప సందేశహరుని వద్దకు చేరుకొని తమ నిజమైన ప్రేమికున్ని పొందుటకు త్వరగా అరబ్ చేరుటకు వారు వ్యాకులత చెందుచుండిరి. వారు పుణ్య భూమి అరబ్ చేరుటకు సంకల్పించిరి. తమ ప్రియునిని సందర్శించు ఉద్దేశముతో ఒక పక్షము కలబ్ వెంట ప్రయాణము మొదలు పెట్టి సరిహారముగా వారికి తమ ధనము, సామాగ్రిని మొత్తము ఇచ్చిరి. కాని ఈ బృందము వాదియుల్ ఖురా చేరగానే క్రూరులు యూదులకు వారిని విక్రయించిరి. ఒక ధనిక, గౌరవనీయ కుటుంబ సుపుత్రుడు యూదుని కొనుగోలు చేయబడిన బానిసగా మారిరి. ఇది ఎంతటి గొప్ప సత్యాన్వేషణ. ఇందుకు మొదట తమ తల్లిదండ్రులను, గృహములోని వసతులను త్యాగము చేసిరి, తర్వాత తమ స్వాతంత్ర్యమును కూడ త్యాగము చేయవలసి వచ్చెను.

తర్వాత ఆ యూదుడు మదీనాలో నివసించే ఒక బంధువునికి విక్రయించెను. వారు మదీనా చేరుకోగానే నా ప్రియుడు, నా లక్ష్యము వచ్చే ప్రాంతము ఇదేనని వారికి అర్థమైనది. ఇదే సమయంలో రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ జన్మ, నివాస ప్రదేశము మక్కాను వదిలి మదీనా శివారులో గల ఖుబా గ్రామమునకు చేరి విడిది చేసిరి. దానికి కొద్ది దూరములోనే హజ్రత్ సల్మాన్ ఫార్సి (రజి) బానిసగా పని చేయుచున్న బనూఖురైజ వారి ఖర్జూరపు తోట యుండెను. నేను తోటలో ఖర్జూరములను తెంపుచుండగా నా యజమాని ఒక బంధువు వేగంగా వచ్చి అన్సార్లను దూషించుచు ఇట్లనెను. వారందరు ఖుబాలో తనను తాను

( 11 వ పేజీలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz